వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 08, జూన్ 2025
16 పేజీలు





## 4కోట్ల 12లక్షలు నిధులు మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు

16వ పేజీలో...

# విషాదం నింపిన.. ఈత సరదా



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌లో శనివారం సరదాగా ఈత కోసం ఏడుగురు యువకులు దిగారు. ఈక్రమంలో ఈత చేస్తున్న క్రమంలో వరద ఉధృతికి ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. ఏడుగురిలో ఒకరు సేఫ్ అయ్యారు. ఈసంఘటనతో అంబట్‌పల్లి గ్రామం విషాధంలో నెలకొంది. గల్లంతైన యువకులందరికీ దాదాపుగా 18సంవత్సరాలు ఉన్నట్లు సమాచారం.

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

## మేడిగడ్డ బ్యారేజ్‌లో ఆరుగురు యువకుల గల్లంతు

## బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

గల్లంతైన వారిలో నలుగురు యువకులు మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన వారు కాగా మరో ఇద్దరు యువకులు మహముత్తారం మండలం కొర్లకుంట, స్థంభంపల్లి(పిపి) గ్రామాలకు చెందిన వారుగా గుర్తించారు.



16 లో..

# నేటి నుంచి.. మృగశిర కార్తె

## చల్లబడనున్న వాతావరణం

ప్రభాతవార్త, వరంగల్ బ్యూరో

ఈ సంవత్సరం ఎండలు దంచి కొట్టాయి. ఎన్నడూ లేని విధంగా అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ఎండవేడిమికి జనం అల్లాడిపోయారు. ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయ్యారు. 48 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మే 25న ప్రారంభమైన రోహిణి కార్తె జూన్ 7 తో

- చేప ప్రసాదం పంపిణీకి సిద్ధం
- వర్షాకాలం ఆరంభానికి సూచిక మృగశిర
- పలకరించనున్న తొలకరి
- వానాకాలం వ్యవసాయ పనులకు రైతులు సమాయత్తం



2 లో..

# భక్తి శ్రద్ధలతో బక్రీద్

## ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు

వివరాలు లోపలి పేజీల్లో






# నేటి నుంచి.. మృగశిర కార్తె

(మొదటి పేజీ తరువాయి..)

ముగిసింది. నేడు మృగశిర కార్తె ప్రవేశిస్తుంది. ఎండవేడిమికి ఉక్కిరి బిక్కిరి అయిన జనం మృగశిర కార్తి ప్రవేశంతో చల్లబడుతుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. పక్షం రోజులపాటు ఉన్న రోహిణి కార్తిలో నాలుగైదు రోజులపాటు వర్షాలు కురిసి వాతావరణము చల్లబడింది. తిరిగి గత నాలుగు రోజులుగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఉక్కపోతతో జనం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక మృగశిర కార్తె ప్రవేశంతో ఉష్ణోగ్రతలు తగ్గి వర్షాలు కురిసి వాతావరణము చల్లబడుతుందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ఆరంభానికి సూచన మృగశిర కార్తె. సూర్య గమనం ఆధారంగా కార్తెలు వస్తాయి. మృగశిర కార్తె ఆరంభం కాగానే వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. మృగశిర కార్తె రోజు చేపలు తింటారు. చేపలు తినడంతో శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయని నమ్ముతారు. హైదరాబాదు లో మృగశిర కార్తె రోజు చేప ప్రసాదాన్ని పంపిణీ చేస్తారు. బత్తిని గౌడ్ కుటుంబం ఈ చేప ప్రసాదాన్ని అందజేస్తారు. శ్వాస కోస రుగ్మతలు ఉన్నవారికి మూలిక ఔషధాలతో నింపిన సజీవ చేపలను అందించే వార్షిక కార్యక్రమం. సూర్యుడు మృగశిర నక్షత్రంలోకి ప్రవేశించినప్పుడు మృగశిర కార్తె ప్రారంభమవుతుంది. ఈ సందర్భంగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న గుహలో కొలువైన జంగు భాయ్ ఉత్సవము ఘనంగా నిర్వహిస్తారు. మృగశిర కార్తె రోజు ఏ ఇంట చూసినా చేపల పులుసు, చేప ఫ్రై వాసన గుమగుమలాడుతుంది. మాంసాహారులు తప్పనిసరిగా చేపల పులుసు చేసుకొని తింటారు. మృగశిర కార్తి రోజు చేపలు తినడము ఏళ్ల తరబడి సాంప్రదాయంగా వస్తుంది. ఎండలతో అల్లాడిన జనం మృగశిర కార్తె ప్రవేశంతో తొలకరి జల్లులతో జనం ఉపశమనం పొందుతారు. దేశంలో ఋతుపవనాల రాకను మృగశిర కార్తె ఆహ్వానిస్తుంది. నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వర్షాలు కురవడంతో నేలతల్లి పులకరిస్తుంది. కర్షకులు తొలకరి జల్లులు పడగానే దుక్కి దున్ని పంటలు సాగు చేసేందుకు సమాయత్తమవుతారు. మృగశిర కార్తె రోజు చేపలు తినటానికి పలు కారణాలు ఉన్నాయి. ఋతుపవనాల రాకతో వాతావరణంలో పలు మార్పులు చోటు చేసుకుంటాయి. వేడి, ఉక్క పోత, ఉష్ణోగ్రతలు తగ్గి చుట్టూ ఉన్న వాతావరణం చల్లబడుతుంది. ఈ విధమైన వాతావరణం మానవుల ఆరోగ్యం పై ప్రభావం చూపుతుంది. ఈ కాలంలో ఎక్కువగా జలుబు దగ్గు ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యలు పెరిగే అవకాశం ఉంది. చేపల్లో ఉండే ఒమేగా3, ఫ్యాటీ యాసిడ్ లు, విటమిన్ డి వంటి పోషకాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. చేపల్లో ప్రోటీన్లు విటమిన్స్ ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. శరీరానికి అవసరమైన పోషణ అందిస్తుంది. ఈ పోషకాలు మానవ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందించి సీజనల్ వ్యాధుల నుంచి రక్షిస్తుంది. అందుకే మృగశిర కార్తి రోజు చేపలు తింటారు. అంతేకాకుండా చేపలు తింటే కంటి చూపు కూడా మెరుగవుతుందని చెప్తుంటారు. మృగశిర కార్తె రోజు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు చేప ప్రసాదం నిమిత్తం హైదరాబాద్ వస్తారు. ఈ చేప ప్రసాదాన్ని 170 సంవత్సరాల నుంచి బత్తిని వంశస్థులు ఆస్తమా రోగులకు పంపిణీ చేస్తున్నారు. శివ ప్రసాద్ నిమిత్తం రెండు రోజులు ముందే ప్రజలు హైదరాబాద్ చేరుకుంటారు. నేడు మృగశిర కార్తె ప్రవేశిస్తున్న నేపద్యంలో వానాకాలం వ్యవసాయ పంటల సాగుకు రైతులు శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే దుక్కులు దున్ని సిద్ధంగా ఉంచారు. జీలుగ విత్తనాలు చల్లారు. కొద్ది రోజుల్లో ఏపుగా పెరగగానే కలియదున్ని దుక్కులు సిద్ధం చేసి నాట్లు వేస్తారు. ఈ సంవత్సరం వర్షాలు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ పేర్కొంది. రుతుపవనాలు కూడా కేరళకు మే నెలాఖరులో వచ్చిన సంగతి తెలిసిందే. ప్రస్తుతము రుతుపవనాలు వెనక్కి తగ్గాయి. తిరిగి రుతుపవనాలు వచ్చే అవకాశాలు ప్రారంభమయ్యాయి. వాతావరణము ఒక్కసారిగా చల్లబడుతుంది. ఇక రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమవుతారు. నాట్లు వేసి కలుపు తీసేంతవరకు రైతులు వ్యవసాయ పనులతో బిజీగా ఉంటారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు ఆయా జిల్లాలలో వానాకాలము పంటల సాగు అంచనా ప్రణాళికలను రూపొందించారు. ఎరువులు, విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉంచారు. రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయం అందించేందుకు ప్రభుత్వము చర్యలు చేపట్టింది. ఈ నెలలో తప్పనిసరిగా రైతుల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమ చేసేందుకు ప్రభుత్వము ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతుంది. యాసంగిలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి పైకము ఖాతాల్లో జమ చేసింది. బోనస్ మాత్రము కొంత మొత్తంలో పెండింగ్లో ఉంది. మెట్ట పంటలైన పత్తి, కంది, పెసర, వేరుశనగ పంటలు కూడా సాగు చేసేందుకు రైతులు విత్తనాలను సిద్ధం చేసి పెట్టుకున్నారు. వేసవి సెలవులు అనంతరం విద్యాసంస్థలు కూడా ఈ నెల 12న ప్రారంభం కానున్నాయి.

## గుడిసెల్లో ఉన్న బడిఈడు పిల్లలు.. గుడిలాంటి బడికి రావాలి..

### హెచ్ఎం మేఘన..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025-26 విద్యా సంవత్సరాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని శుక్రవారం 6వ తేది నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, కమలాపూర్ మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్వచ్ఛంద సంస్థల యాజమాన్యాలు బడి బాట కార్యాక్రమాన్ని ఘనంగా చేపట్టాయి. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు శనిగరం మేఘన, జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బోరగల తిరుమల పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో భారీగా బడిబాట కార్యాక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్య ముఖ్య అతిథిగా హజరైయ్యారు. హుజురాబాద్ ఆర్టీసీ డిపో ఏరియాలో రోజు వారి కూలీల గుడిసెల్లో జీవించే నిరుపేద కుటుంబాలను గుర్తించి, 5-16 సంవత్సరాల లోపు ఉండే పిల్లలు బడిలో మాత్రమే ఉండాలని, తల్లిదండ్రులు పనిలో ఉండాలని బడి బయట పిల్లలను గుర్తించి, ప్రైమరీ ప్రభుత్వ పాఠశాల ప్రిన్సిపల్ మేఘన, సామాజిక కార్యకర్త వేల్పుల ప్రభాకర్లు గుడిసె గుడిసె తిరుగుతూ.. తల్లిదండ్రులకు విద్యపై అవగాహన కల్పిస్తు గుడిసెలో ఉన్న బడిడు పిల్లలందరు, ఈ నెల 12వ తేది నుండి గుడిసెల్లో నుండి గుడిలాంటి బడిలోకి రావాలని పలువురు విద్యార్థుల పేర్లు నమోదు చేసుకున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత భోజనం, పౌష్టికాహారమైన గుడ్లు, పాలు, రాగిజీవ, ఉచితంగా




బట్టలు, బూట్లు, పుస్తకాలు, నోట్‌బుక్‌లు, ఉచిత భోజనం నాణ్యమైన మాతృభాష తెలుగుతో పాటు ఇంగ్లీష్ విద్య అందిచడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయురాలు మేఘన తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. మీది మీది మెరుపులు చూసి, వేలు, లక్షల రూపాయల అప్పులు చేసి, ప్రైవేట్ పాఠశాలవైపు పోవద్దని ఉన్నత విద్యను అభ్యసించిన, ఉపాధ్యాయ బృందాలు ప్రభుత్వ పాఠశాలల్లో భోదన అందిస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న పిల్లలకే భవిష్యత్తులో సర్కారు కొలువులు దక్కుతుందని మేఘన తల్లిదండ్రులకు వివరించారు. బాలికల పాఠశాలలో కమీషనర్ సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను అధిక సంఖ్యలో చేర్పించడం ద్వారా పేద కుటుంబాలకు మేలు చేసినవారమవుతామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినీ, విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు ఉన్నాయన్నారు. విద్యతో పాటు క్రీడలు, ఉల్లాసానికి సాంస్కృతిక కార్యక్రమాలు, మేడిటేషన్ కార్యక్రమాలు ఒక్క ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటాయని కమీషనర్ సమ్మయ్య తెలిపారు. ఈ బడిబాట కార్యక్రమం ర్యాలీలో ప్రజాప్రతినిధులు కల్లెపల్లి రమాదేవి, ఉజ్మ నురీన్, ఇమ్రాన్, రిటైర్డ్ హెడ్‌మాస్టర్లు వేల్పుల రత్నం, గుంటి రాజయ్య, సొల్లు సారయ్య, కెసరి మధుకర్ రావు, బండ కిషన్, పాఠశాల ఉపాధ్యాయులు పల్కాల ఈశ్వర్ రెడ్డి, ఆసియా, రోజారాణి, మాధవిలత, మారుతి ప్రసాద్, ఇమ్మడి సంపత్ కుమార్, శ్రీనివాస్, శ్రావణి, రాములు, శోభారాణి, సిఆర్పిలు దామోదర్, అమరేందర్, మున్సిపల్ కార్యలయ మేనేజర్ భూపాల్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## బడిబాటలో ఉపాధ్యాయులు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లి జెడ్‌పిఎస్ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామసభ నిర్వహించి ప్రభుత్వ పాఠశాల ప్రత్యేకతలను వివరించారు. ఉచిత పుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్నా భోజన కార్యక్రమం, ఉచిత నోటు బుక్కులు ప్రభుత్వం అందిస్తున్నదని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జరీనా అంజుమ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు రమేష్, రాజేందర్, ఐలయ్య, సంతోష్ కుమార్, స్వామి, సుజాత ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛత్తీస్గఢ్ పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్ట్ నాయకులు

బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల కు పోలీసులు ప్రాణ హాని తలపెట్టకుండా వెంటనే కోర్ట్ లో హాజరు పరచాలి.. పౌర హక్కుల సంఘం తెలంగాణ..ఛత్తీస్గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని ఇంద్రావతి నేషనల్ పార్క్ అటవి ప్రాంతంలోని ఒక గ్రామంలో నిన్న మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ మెంబర్ సుధాకర్,తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబెర్ మైలారపు ఆడేళ్ళు !! భాస్కర్, బండి ప్రకాష్, నేషనల్ పార్క్ కార్యదర్శి దిలీప్ ,మద్దెడు ఏరియా కార్యదర్శి సీటు, రామన్న డిసి మెంబర్, మున్నా, సునీత, మహేష్ లతో పాటు పది మంది మావోయిస్ట్ నాయకుల ను పోలీసులు ప్రాణాలతో పట్టు కొన్నారు. నిన్న సుధాకర్ ను ఎన్కౌంటర్ పేరున హత్య చేశారు. అలాగే ఈరోజు సాయంత్రం భాస్కర్ ను కూడా ఎన్కౌంటర్ పేర్న హత్య చేశారు. ఇంకా వారి అదుపులోని బండి ప్రకాష్, మిగతా మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరున హత్య చేసే ప్రమాదముంది, వారికి ఎలాంటి హాని తల పెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని పౌరహక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేస్తున్నది . ప్రాణాలతో దొరికిన దొరికిన మావోయిస్టు నాయకులను ఎన్కౌంటర్ పేరా హతమార్చడం రాజ్యాంగ విరుద్ధం చట్ట వ్యతిరేకం.దేశవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులు, ,ప్రతిపక్ష పార్టీలు దీన్ని ముక్త కంఠం తో ఖండించాలని కోరుతున్నాం. మావోయిస్ట్ పార్టీ ప్రకటించినట్లు గా కేంద్ర ప్రభుత్వం కూడా కాల్పుల విరమణ ప్రకటించి,మావోయిస్ట్ పార్టీ తో శాంతి చర్చలు జరపాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ డిమాండ్ చేస్తుంది......

## రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

### -- తహశీల్దార్

వీణవంక, ప్రభాత వార్త:



రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకొని ప్రయోజనం పొందాలని తహశీల్దార్ అంబటి రజిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతులు తమ రకరకాల భూ సమస్యల పై దరఖాస్తులు చేసుకోవాలన్నారు. రైతులు భూ సమస్యలతో ఇబ్బందులు పడకుండా సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నాలుగవ రోజైన శుక్రవారం వీణవంక మండల కేంద్రంలో జరుగగా 100 గా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ నిజాముద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, రెవెన్యూ పరిశీలకులు రవి, నర్సయ్య లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక నూతన ఎస్ఐ గా ఎ. తిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ తోట తిరుపతిని కమిషనరేట్ కు బదిలీ చేశారు. కరీంనగర్ సిటిసి లో పని చేసిన తిరుపతి ఇక్కడి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషిచేస్తానని, మధ్యవర్తులు లేకుండా ఫిర్యాదుదారులు నేరుగా పోలీస్ స్టేషన్ రావచ్చన్నారు.

## త్యాగానికి, ప్రేమకు, సమానత్వానికి ప్రతీక బక్రీద్

### -- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

పవిత్ర బక్రీద్ పర్వదిన పండుగ త్యాగానికి, ప్రేమకు, సమానత్వానికి ప్రతీక అని, మానవతా విలువలను పరిరక్షిస్తూ, అన్నదమ్ములలా మమకారంతో జీవించే సమాజాన్ని నిర్మించేందుకు బక్రీద్ మార్గనిర్దేశం చేస్తుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. మన నియోజకవర్గంలోని ప్రతి ఇంట్లో ఆనందం వెల్లివిరిసి, ప్రతి రైతు పంటలు బాగా పండాలన్న ఆశతో, ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆహ్లాదంగా ఉండాలని నేను మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నానని అన్నారు. మతాలకు, సాంప్రదాయాలకు అందరూ గౌరవం ఇచ్చే తెలంగాణ మట్టిలో ఈ పండుగ సామరస్యానికి ప్రతీకగా నిలవాలని అన్నారు. మన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు శాంతిగా, చల్లగా పాడిపంటలతో కళకళలాడుతూ బక్రీద్ వేడుకలు జరుపుకోవాలని ఆశిస్తూన్నానని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

# జగిత్యాలలో రోడ్డు ప్రమాదం

**◈రాఘవపట్నంలో విషాదం**

గొల్లపల్లి, ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన సిరివేణి రవి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందటంతో గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన సిరివేణి నర్సయ్య, అంజవ్వ ల కుమారుడు రవి గురువారం రాత్రి జగిత్యాలలో పనులు ముగించుకుని ద్విచక్ర వాహనం పై స్వగ్రామానికి వెళుతుండగా జగిత్యాల రూరల్ మండలం లో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో రవి కి తీవ్ర గాయలు అయ్యాయి. చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటన వారి కుటుంబం లో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలతో గ్రామం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఫాజుల్ నగర్ కు చెందిన అనిత తో రవి కి గత ఆరు నెలల క్రితమే వివాహం జరిగింది. అందరితో కలివిడిగా ఉండే యువకుడి ఆకస్మిక మృతితో స్నేహితులు, గ్రామస్తులు జీర్ణించుకోలేకపోతున్నారు చిన్న వయసులోనే నూరేళ్ళు నిండాయి బిడ్డా అంటూ రోదించటం గ్రామస్థులను కంటతడిపెట్టించింది.

# రుద్రంగి పోలీసుల చైతన్య యాత్ర

**◉ రాజీ మార్గమే రాజ మార్గం**
**◉ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**
**◉ ఎస్ఐ మోతిరామ్**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ నేపథ్యంలో పెండింగ్‌లో ఉన్న కేసులను రాజీ ద్వారా పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు పోలీసులు. రుద్రంగి ఎస్ఐ ఎం. మోతిరామ్ ఆధ్వర్యంలో పోలీసు బృందం మానాల, ఇతర గ్రామాలను సందర్శించి కేసుల సంబంధిత పక్షాలతో మాట్లాడి, సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకునేలా అవగాహన కల్పించారు. రాజీ మార్గమే రాజ మార్గం అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కలిగించారు. గ్రామాల్లో వ్యక్తిగతంగా హాజరై ఫిర్యాదుదారులు మరియు ప్రత్యర్థుల మధ్య సంభాషణ జరిపి, పరస్పర అంగీకారంతో రాజీలకు సహకరిస్తూ ప్రజలలో న్యాయ వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందిస్తున్నారు. జాతీయ లోక్ అదాలత్ అనేది న్యాయ విభాగాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా తీసుకొచ్చిన గొప్ప అవకాశమని ఎస్ఐ మోతిరామ్ అన్నారు. ఎస్ఐ మోతిరాం కు సన్మానం. నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టి తొలిసారి రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం దెగావత్ తండా గ్రామానికి వచ్చిన సందర్భముగా ఆయనకు మాజీ సర్పంచ్ దెగావత్ సరితా తిరుపతి తోపాటు విడిసి సభ్యులు గ్రామ పెద్దలు ఎస్ఐ ని ఘనంగా సన్మానించారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

పినపాక ప్రభాత వార్త:

త్యాగానికి ప్రతీకగా నిలిచే పవిత్ర బక్రీద్ (ఈద్ అల్‌అధా) పండుగను శనివారం మండల వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులకు వెళ్లి ముస్లిం సోదరులు సామూహిక నమాజ్‌లో పాల్గొన్నారు. అల్లాహ్ పట్ల తమకున్న విశ్వాసాన్ని చాటుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రవక్త ఇబ్రహీం త్యాగానికి గుర్తుగా ఖుర్బానీ కార్యక్రమం నిర్వహించారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

చందుర్తి, జూన్ 7: ప్రభాతవార్త :



చందుర్తి మండలం మూడపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన 2007 2008 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరికొకరు పలకరించుకుంటూ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమ నిర్వాహనకు కృషి చేసిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు, ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆటపాటలు ఆకట్టుకున్నాయి, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గొర్రె దేవేందర్, జనపాల వెంకటయ్య, కనపర్తి శ్రీనివాస్, తుల శ్రీనివాసరావు, తిప్పని కవిత, జనగామ తిరుపతి, నీరటి శ్రీనివాస్, అటెండర్ ఎండి నాజర్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# రుద్రంగి మండలంలో ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని బక్రీద్ పండుగ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి, మండల కేంద్రంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు, గ్రామంలో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు, రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, ఎస్సై మోతి రామ్, నాయకులు, ముస్లిం పెద్దలు తదితరులు వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# ముదిరాజ్‌కు ఇచ్చిన హామీలను అమలు పరచాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



ఎన్నికల ముందు కాంగ్రెస్ ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చాలని ముదిరాజ్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ముదిరాజ్‌లకు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. ముదిరాజ్ సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం భవిష్యత్‌లో ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముదిరాజ్‌ల ముద్దుబిడ్డ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌పై అసత్యపు ఆరోపణలు, విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పాల శ్రీనివాస్, కారుపాకల శ్రీనివాస్, బొమ్మనవేణ రాజేశం, పోగుల సతీష్, గుర్రాల రాజయ్య, మూగ రవీందర్, గుండారం రవి, కొలిపాక లక్ష్మీనర్సయ్య, గరిగంట నర్సింహా రాజు, ఎర్రం లక్ష్మణ్ తదితరులున్నారు.

# నేరాలు-దారుణాలు

# విద్యుత్ ప్రమాదంలో హెల్పర్‌కు తీవ్ర గాయాలు

**◈ కరీంనగర్ ఆస్పత్రికి తరలింపు**

చందుర్తి జూన్ 7 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన నక్క ఆంజనేయులు (50) అనే అసిస్టెంట్ హెల్పర్‌కు విద్యుత్ ప్రమాదంలో శనివారం తీవ్ర గాయాల య్యాయి, మండలంలో దేవుని తండా గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తు చేస్తుండగా 11 కె.వి విద్యుత్ వైర్లు తాగడంతో ఆంజనేయులకు బలమైన విద్యుత్ షాక్ తగలడంతో ట్రాన్స్ఫార్మర్ పై నుండి కింద పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి, అక్కడే ఉన్న లైన్మెన్ జనార్ధన్ స్పందించి ఆంజనేయులు ను 108 అంబులెన్స్ లో వేములవాడ ఆసుపత్రికి తరలించారు, ననుగుల అసిస్టెంట్ హెల్పర్ అందుబాటులో లేకపోవడంతో బండపల్లి అసిస్టెంట్ హెల్పర్ ఆంజనేయులు తో విద్యుత్ మరమ్మత్తు పనులు చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది, పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు, విద్యుత్ ప్రమాదంలో గాయపడ్డ అసిస్టెంట్ హెల్పర్ ఆంజనేయులును సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సెస్ సిబ్బంది పరామర్శించారు.

# గుడిలో దొంగతనాలు చేసిన నలుగురి నిందితుల అరెస్టు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలంలోని భీంపల్లి, మర్రిపల్లిగూడెం గ్రామాలలోని గుడులలో హుండి పగులగొట్టి దొంగతనం చేసిన నలుగురు యువకులను కమలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. జమ్మికుంట మండలం మారుతి నగర్ కు చెందిన జానబోయిన అరవింద్, హుజురాబాద్ కొత్తపల్లికి చెందిన గుల్ల ప్రవీణ్, హుజురాబాద్ పెద్ద పాపయ్యపల్లి కి చెందిన గట్టు మనోజ్, జమ్మికుంట ఇందిరానగర్ కు చెందిన శ్రీరాముల రాజేష్‌లు దొంగతనాలకు పాల్పడ్డారు. వీరి నుండి పోలీసులు రెండు ద్విచక్ర వాహనాలు, నాలుగు మొబైల్ ఫోన్లు, 38వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. వారు భీంపల్లి, మర్రిపల్లిగూడెం లలోనే కాకుండా వీరి విచారణలో జమ్మికుంట, దామెర, శాయంపేట, ఆత్మకూరు మండలాల్లోని గుడుల్లో కూడా దొంగతనాలు చేసినట్లు వెల్లడైంది. శనివారం వారిని అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు సిఐ హరికృష్ణ తెలిపారు.

# అప్పుల బాధ తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ముస్తాబాద్ , ప్రభాతవార్త:



ముస్తాబాద్ మండల కేంద్రం కు చెందిన పెరమండ్ల కృష్ణ 50 అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న ఘటన ముస్తాబాద్ లో చోటుచేసుకుంది వివరాలకు వెళితే పెరమండ్ల కృష్ణ గత నాలుగు సంవత్సరాల కిందట తన కూతురు వివాహానికి 4 లక్షల రూపాయలు అప్పు తీసుకొచ్చి కృష్ణ పనిచేస్తూ క్రమంలో చేయి విరగడంతో తీసుకువచ్చిన అప్పు ఎలా తీర్చాలని బాధపడుతూ అనారోగ్యంతో ఉండడంవల్ల జీవితంపై విరక్తి చెంది తెల్లవారు జామున చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై గణేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.




## భక్తి శ్రద్ధలతో ఘనంగా బక్రీద్ వేడుకలు

**-ఈద్గాల వద్ద సామూహిక ప్రార్ధనలు**

**-సందేశమిచ్చిన ముస్లీం మత గురువులు**

*కాటారం, జూన్ 7, ప్రభాతవార్త*



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను కాటారం సబ్ డివిజన్ వ్యాప్తంగా శనివారం ముస్లీంలు భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఆయా ప్రాంతాల పరిధిలోని ఈద్గాల వద్ద, గ్రామాల్లో దర్గాల్లో సామూహిక ప్రార్ధనలు చేశారు. ఈమేరకు మత గురువులు సందేశమిచ్చారు. అనంతరం వారివారి ఇండ్లలో ముస్లీంలు బంధువులు, మిత్రులు విందు ఇచ్చారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ సందర్భంగా దానధర్మాలు చేశారు. మాజీ ప్రజాప్రతినిధులు, ఆయా రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజలు ఒకరికొకరు అలైబలై శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. బక్రీద్ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కాటారం, మహదేవపూర్ పోలీస్ సర్కిళ్ల పరిధిలో గల పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు.

## మల్హార్ కు కోటి రూపాయల నిధులు మంజూరు

*మల్హార్‌రావు, జూన్ 7, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో అంగన్వాడి కేంద్రాల భవనాలు మరియు గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం ఎంజీఎన్ఆర్ఎస్ మరియు 15వ ఫైనాన్స్ నిధుల నుండి కోటి రూపాయలు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.అందులో భాగంగా పెద్దతుండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని కిషన్ రావు పల్లి అంగన్వాడి భవనానికి 12 లక్షలు, గాదంపల్లి అంగన్వాడి బిల్డింగ్ 12 లక్షలు, పెద్ద తూండ్ల 2 అంగన్వాడి బిల్డింగ్ 12 లక్షలు (ఆడవాల పల్లి) వల్లెంకుంట అంగన్వాడి బిల్డింగ్ 12 లక్షలు మల్లంపల్లి అంగన్వాడి బిల్డింగ్ 12 లక్షలు మరియు కొయ్యూరు గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, మల్లంపల్లి గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షల చొప్పున మొత్తం కోటి రూపాయలు మంజూరు చేయడం జరిగింది. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కోటి రూపాయల నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు మండల ప్రజల పక్షాన మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు కృతజ్ఞతలు తెలియజేశారు.ఎన్నో సంవత్సరాల నుండి అద్దె భవనాలలో మరియు అరకోర వసతులతో నడుస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవనాల నిర్మాణంతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యమంతమైన విద్య అందనున్నట్లు ఆయన తెలిపారు.

## తాటి చెట్టు నుండి పడి గీతా కార్మికుడికి గాయాలు

*చిట్యాల, జూన్ 7 ప్రభాతవార్త:*



మండలంలోని జడల్ పేట గ్రామానికి చెందిన గీత కార్మికుడు భయగాని సమ్మయ్య (55) తాటి చెట్టు నుండి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన సమ్మయ్య తన వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కి కళ్ళు గీస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడ్డాడు. దీంతో అతనికి కాలు విరిగి తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. సమ్మయ్య ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## శిలాఫలకాల ధ్వంసం పిరికిపంద చర్య

*భూపాలపల్లి రూరల్, జూన్ 07, ప్రభాతవార్త:*



భూపాలపల్లి మండలం మొరంచపల్లి, నాగారం గ్రామాలలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొద్ది గంటలలోనే శిల ఫలకాలను ప్రతిపక్ష నేతల ప్రోద్భలంతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయగా వారిపై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సీరియస్ అయ్యారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఏదైనా వ్యక్తిగత విషయాలు ఉంటే ఉండనివ్వండి కానీ అభివృద్ధి పనులకు అడ్డు తగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే ఈ సందర్భంగా హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అన్నారు గత 10 ఏళ్ల అధికారంలో ఉండి కూడా పేదలకు ఒక ఇల్లు కూడా ఇవ్వలేని టిఆర్ఎస్ గుండాయిజం మానుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. శిలాఫలక దంసానికి పాల్పడిన దుండగులను అదుపులోకి తీసుకొని దాని వెనుక ఎంత నివారణ చట్టరీత్య కఠినంగా శిక్షి ంచాలని ఎమ్మెల్యే పోలీస్ అధికారులను ఆదేశించారు.

## ఐకమత్యంగా సోదర భావంతో జీవించాలి: ఎమ్మెల్యే

*కొత్తగూడెం టౌన్, జూన్ 7 - ప్రభాతవార్త:*

బక్రీద్ సందర్భంగా కొత్తగూడెం ఈద్గాలో శనివారం ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా,డిఎస్పి రెహమాన్,రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూ ఘర్ అధ్యక్షులు డా. నయీమ్ ఖురేషి బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.అందరూ ఐకమత్యంతో సమైక్యతతో సోదర భావంతో జీవించాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, జూన్ 7 - ప్రభాతవార్త:*

బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ పోటీలను టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములుటాస్ వేసి ప్రారంభించారు. వేపలగడ్డ లోని వివిన్ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బ్యాట్మెంటన్ ఛాంపియన్ షిప్ పోటీలను టాస్ వేసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పాల్గొని మాట్లాడారు. ఐటీడీఏ పిఓ రాహుల్ బ్యాట్మెంటన్ పోటిల్లో పాల్గొని క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ప్రెసిడెంట్ రవి కుమార్, జనరల్ సెక్రటరీ డాక్టర్ సావిత్రి, ట్రెజరర్ కె రమేష్ పాల్గొన్నారు.

# వైద్యం వికటించి మరో ప్రాణం బలి

**- ప్రాణం ఖరీదు... మాట్లాడుకున్నంత....**

**- ఆపరేషన్ సమయంలో మత్తు ఎక్కువ అవడమే కారణం అంటున్న కుటుంబ సభ్యులు**

**- ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి మృతదేహం తరలింపు**

*కొత్తగూడెం, జూన్ 7 - ప్రభాతవార్త:*

తనకు తెలిసిన వారి ద్వారా పొరుగు రాష్ట్రం నుంచి ఇక్కడికి వచ్చారు. మంచి వైద్యం.. తక్కువ ధరకే వైద్యం అందిస్తారు.. ఖచ్చితంగా మీకు నయం అవుతుందని తెలుసుకున్న వారు వారం రోజుల పాటు ఇక్కడే ఉన్నారు... వైద్యుడు దేవుడితో సమానం... ఆయన హస్తవాస్తి... చేతి మహిమ... ఖచ్చితంగా నయమై తిరిగి ఇంటికి వస్తానని కుటుంబ సభ్యులతో చెప్పి వచ్చిన వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. ప్రతీ విషయంలో డబ్బులు ఖర్చు పెట్టాలంటే వెనకడుగు వేసే వారు వైద్యం చేయించుకోవడం కోసం ఆలోచించకుండా ఖర్చు పెట్టడానికి ముందుకొస్తారు. అలా వారి ఆలోచనలను ఆసరా చేసుకొని ప్రైవేట్ ఆస్పత్రులు డబ్బులు గుంజేందుకు వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు.

మనిషికి ఉన్న రోగం, జబ్బు తగ్గించుకోవడానికి ఎంతో నమ్మకంతో వైద్యుడు దగ్గరికి వెళ్తాం. సరైన వైద్యం దక్కితే రోగి స్వస్థత పొందుకొని సంతోషంతో ఇంటికి తిరిగి చేరుకుంటారు, కొన్ని సందర్భాల్లో రోగులుఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో తమకు దగ్గరలో లేదా తెలిసిన ఆర్ఎంపీలు చెప్పిన మాటలు విని ఆధునిక హంగులతో ఏర్పాటుచేసిన బోర్డులు భవనాలను చూసి మోసపోయి అర్హతలేని వైద్యుల దగ్గర వైద్యం కోసం వెళ్లిన తర్వాత వైద్యం వికటించి మరణిస్తున్న సందర్భాలు చాలానే చూస్తుంటాం అలాంటి సంఘటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలో చోటుచేసుకుంది. మే నెలలో ఎన్ కె నగర్ గ్రామపంచాయతీ పరిధిలో నివాసం ఉంటున్న మహిళ చికిత్స నిమిత్తం ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి వైద్యం వికటించి మృతి చెందిన సందర్భంలో ఆసుపత్రి యాజమాన్యం హుటాహుటిన కుటుంబ సభ్యులతో చర్చలు జరిపి మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్త పడ్డారు. నెలరోజులు గడవకముందే మండలంలో మరొక సంఘటన జరగడంతో మండల వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణపై చర్చ జరుగుతున్నట్లు సమాచారం.జిల్లాలో ప్రధానంగా కొత్తగూడెం పాల్వంచ భద్రాచలం మణుగూరు కేంద్రాలలో వందలకు పైగా ప్రైవేటు ఆసుపత్రులు నిర్వహిస్తున్నారు వీటికి అనుబంధంగా రక్తపరీక్ష కేంద్రాలు డయాగ్నస్టిక్స్ కూడా ఏర్పడ్డాయి. ముఖ్యంగా జిల్లా జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలో ప్రవేట్ ఆసుపత్రుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రైవేట్ ఆస్పత్రులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి, ప్రవేట్ ఆసుపత్రుల నిర్వహణలో ఉన్న లోపాలను నియంత్రించడంలో విఫలం కావడంతో ప్రవేట్ ఆసుపత్రులలో అనుమతి లేని సిబ్బందితో వైద్యం నిర్వహించడం, సాంకేతిక పరిజ్ఞానం అనుభవం లేని వారితో రక్త పరీక్ష కేంద్రాలు, డయాగ్నస్టిక్ సెంటర్లో నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లా వైద్యశాఖ అధికారులు నిబంధనలను పాటించకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు కేవలం షోకాజు నోటీసులు తోనే సరిపెట్టుకోవడంతో చుంచుపల్లి మండలంలో ప్రవేట్ ఆసుపత్రులపై నియంత్రణ విఫలమైనట్టుగా పలువురు చర్చించుకుంటున్నారు.

**- వైద్యం కోసం వస్తే .... చంపేశారు...**

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా వాస్తవాయి మండలం కంభంపాడు కు చెందిన కంభంపాటి కోటేశ్వరరావు నడుము నొప్పి చికిత్స కోసం తన తెలిసిన వారి ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ లోగల ప్రవేట్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం జూన్ నెల రెండో తారీకు ఆసుపత్రిలో జాయిన్ అయ్యారని వారం రోజుల చికిత్స అనంతరం శుక్రవారం రాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఆపరేషన్ నిర్వహించాలంటూ మత్తు ఇంజక్షన్ ఇచ్చారని, అటుపై తెల్లారే వరకు వెంటిలేటర్ పై ఉంచి ఉదయాన్నే రోగి పరిస్థితి విషమంగా ఉందంటూ మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారని తెలిపారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు శవాన్ని మీరు తీసుకువచ్చారని చెప్పడంతో విస్తుపోయిన కుటుంబ సభ్యులు చికిత్స చేసిన డాక్టర్ను నిలదీసేందుకు తిరుగు ప్రయాణమై వస్తుండగా మార్గమధ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసులు సుజాతనగర్ ప్రాంతంలో అంబులెన్స్ వాహనాన్ని ఆపడంతో ఆంబులెన్స్ డ్రైవర్ వాహనాన్ని వదిలిపెట్టి పారిపోయాడని తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని కొత్తగూడెం ప్రభుత్వాసుపత్రిలోని మార్చురీకి తరలించారని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఆస్పత్రి యాజమాన్యం ఆర్థిక సాయం అందించడంతో ఇరు వర్గాలు రాజీ పడినట్లు తెలిపారు. పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

**- అనుమతులు లేకపోయినా వైద్యం...**

జిల్లా కేంద్రంగా కొత్తగూడెం ఏర్పాటు కావడంతో ప్రైవేట్ ఆస్పత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వచ్చిరాని వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అసలు డాక్టర్ పట్టా లేకపోయినా కానీ ఎంబీబీఎస్ అంటూ బోర్డులు పెట్టుకోవడంతో పాటు మల్టీ స్పెషాలిటీ వైద్యశాల అంటూ కొత్త హంగులు, అందరినీ ఆకర్షించే విధంగా ఇంటీరియర్ డిజైన్లు చేయించడంతో ఇదేదో పెద్దాసుపత్రి అనుకొని ప్రజలు నిలువునా మోసపోతున్నారు. అసలు వచ్చిరాని వైద్యం, అక్కడ ఉన్న సిబ్బంది కూడా ఏమీ తెలియని వారు, అరకొరగా వైద్య సేవలు అందించడం, తీరా ఇదంతా తెలిసిన తర్వాత బిల్లు మొత్తం తడిసిమోపెడవుతోంది. తాము ఇంటికి వెళ్తామని చెప్పినా కానీ ఏదో ఒక కారణం చూపిస్తూ లేనిపోని రోగాలు అంటగడ్టి ప్రజలను మోసం చేస్తున్నారు. అందుకే శుక్రవారం జరిగిన ఇప్పుడు సాక్షంగా మారింది. జిల్లా వైద్యాధికారులు కొత్తగూడెంలోని ఆస్పత్రులను తనిఖీ చేసి అన్నింటికి అనుమతులు ఉన్నాయా లేదా, నిబంధనల మేరకు వైద్యం చేస్తున్నారా లేదా అని పరిశీలించి అనుమతులు లేని వాటిని సీజ్ చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.,

# నేడు భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర వర్క్ షాప్

**బీవీపీ ఓరుగల్లు శాఖ కార్యదర్శి కే. సత్యనారాయ**

*జూన్ 7, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:ఆదివారం హనుమకొండ లోని వాగ్దేవి కళాశాలలో భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు బివిపి ఓరుగల్లు శాఖ కార్యదర్శి కే.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ వర్క్ షాప్ లో వివిధ అంశాలపై బివిపి సభ్యులకు అవగాహన కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పరిధిలోని వివిధ భారత్ వికాస్ పరిషత్ బాధ్యులు హాజరయ్యే ఈ వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా బివిపి దక్షి ణ ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి డి.పురుషోత్తం శాస్త్రి, సభాధ్యక్షులుగా బివిపి ఓరుగల్లు శాఖ అధ్యక్షుడు డి.సుధీర్ కుమార్, గౌరవఅతిథులుగా బివిపి ప్రాంత అధ్యక్షులు నాగ శేఖర్ గుప్తా, బివిపి దక్షి ణ ప్రాంతీయ సంయుక్త కార్యదర్శి ఇ.డి.నాగరాజు, ప్రాంతీయ కార్యదర్శి శివరామకృష్ణ పాల్గొంటారన్నారు.






# టి జి ఎస్ ఆర్ టి సి ప్రత్యేక టూర్ ప్యాకేజీలు

*ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారిచే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఎం డి సజ్జనార్ ఆదేశానుసరముగా నడుపుతున్నామని వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న ఒక ప్రకటనలో తెలియజేసినారు.టూరు వివరాలను ఈ క్రింది విధంగా ఉన్నాయని తెలియజేశారు. రామప్ప, బోగత జలపాతం, మల్లూరు వెళ్ళుటకు ఎక్స్ప్రెస్ బస్ ఒక్కరికి 530/ రూపాయల చొప్పున మినిమం 35 మంది ప్రయాణికులు ఒక గ్రూపుగా వస్తే ఇస్తామని తెలియజేశారు. అలాగే ప్రసిద్ధ శైవ క్షేత్రాలైనటువంటి పంచరామాలను సందర్శించడానికి ఒక్కరికి 2300/ చొప్పున సూపర్ లగ్జరీ బస్ కి చార్జి చేస్తున్నామని, తేది 27.06 .2025 రోజున సాయంత్రం 5.00 గంటలకు హన్మకొండ నుండి బస్సు బయలుదేరును అని తెలియజేశారు. పంచారామాలకు ఐదు శైవ క్షేత్రాలు 1) అమరావతి (అమరేశ్వరాలయం), 2) భీమవరం (సోమేశ్వరాలయం), 3) పాలకొల్లు (క్షీ ర రామలింగేశ్వరాలయం), 4) ద్రాక్షారామం (భీమేశ్వరాలయం), 5)సామర్లకోట (కుమార రామ భీమేశ్వరాలయం)తదితర ఆలయాలకు ప్రత్యేక బస్సు బయలుదేరు తుందని తెలియజేశారు.ఇట్టి అవకాశాన్ని భక్తులందరూ వినియోగించుకోవలసిందిగా ఇట్టి విషయమై వారి సంసిద్ధతను తెలియజేయడానికి ఈ క్రింది నెంబర్లను సంప్రదించవలసిందిగా 99592260489063452131 93465 54351 ఒక ప్రకటనలో డిపో మేనేజర్ వి. జ్యోత్స్న కోరారు.

# పాలకుర్తి ఎమ్మెల్యే ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా జానారెడ్డిని కలిశారు



*రాయపర్తి ప్రభాతవార్త జూన్ 7*

హైదరాబాద్ లో కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి గారిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి గారు.ఈ సందర్భంగా జానారెడ్డి గారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాజా రాజకీయ పరిణామాలు, పాలకుర్తి అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.

# బక్రీద్ ప్రత్యేక ప్రార్థనలు

*గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త*



మండలంలోని ముస్లిం సోదర కుటుంబాలు శనివారం బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ శివారులోని పాకాలవాగు ఒడ్డున ఉన్న ఈద్గా వద్ద మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. ఆ తర్వాత పరస్పర ఆలింగనాలతో 'ఈద్ ముబారక్' అంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ప్రార్థనల్లో స్థానిక ముస్లిం పెద్దలు పలువురు పాల్గొన్నారు.

# పేదింటోడి సొంత కళ

## -కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుంది

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

*సంగెం, జూన్ 7, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో పేదింటోడి సొంత కళ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సంగెం గీసుగొండ మండల పరిధిలోని నందనాయక్‌తండా, కింజ్యాతండా, దూద్యతండా, ఎలుకుర్తి హవేలి, ఊకల్ హవేలి, సంగెం మండల పరిధిలోని గుంటూరుపల్లి, ఆశలపల్లి, కాట్రపల్లి, కుంటపల్లి, చింతలపల్లి, పర్లారిగూడ, పోచమ్మతండ, సంగెం గ్రామాల్లో శనివారం రోజున ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇండ్లకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పూజలు చేసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ధ కాలం తర్వాత నివాసం లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ పట్టాలను పంపిణి చేయడం హర్షనీయమని ఆయన కొనియాడారు. పరకాల నియోజకవర్గంలో నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరి అయ్యాయని తెలిపారు. పేదింటోడి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం అవుతుందని గత ప్రభుత్వ పాలకుల నిర్వాకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని భారతదేశంలోనే 5లక్షలతో నిరుపేదల సొంతింటి కళ నెరవేర్చే ఏకైక లక్ష్యం ఇందిరమ్మ ఇండ్ల పథకమని యన తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా లోన్ సదుపాయం కల్పించామని ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇండ్లను నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మహిళా సంఘాల ద్వారా రుణాలు కల్పించామని, ఉచిత ఇసుక పంపిణి చేస్తున్నామని ఆయన తెలిపారు. గత పది సంవత్సరాల పాలనలో చేసిన బిఆర్‌ఎస్ కుటుంబ పార్టీ పేదోడి ఇంటి కళను నెరవేర్చలేక నిర్వీర్యం అయిపోయిందని ఒక ఒక డబుల్ బెడ్‌రూమ్ పడితే అది కాంట్రాక్టు చేతికి ఇవ్వడంతో ఎక్కడికక్కడే ఇండ్లు పగుళ్లకు గురవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన టిఆర్‌ఎస్ పార్టీ బిఆర్‌ఎస్‌గా మార్చుకొని తెలంగాణను దోచుకొని అప్పుల ఊబిలోకి కూరుకుపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నాడు బిఆర్‌ఎస్ ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తామని చెప్పి మోసపూరిత మాటలతో ప్రజలను మోసం చేశారని తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టాలని బిఆర్‌ఎస్ నాయకులు చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు దశల వారిగా ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చుటకు సిద్ధంగా ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు గావించబడుతున్నాయని ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వవద్దని ఎవరైనా లబ్ధిదారుల వద్ద డబ్బులు వసూలు చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారిని పార్టీ నుండి తొలగిస్తామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర నిరుపేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని లబ్ధిదారులకు విడుతల వారిగా ఐదు లక్షలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని పదేళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఇల్లు రాలేదని బాదపడవద్దని త్వరలోనే సెకండ్ ఫేజ్‌లో తప్పకుండా వారికి ఇల్లు ఇస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల ఎంపిడివో రవీందర్, సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, గీసుగొండ మండల తహసీల్దార్ రియాజ్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు జనగామ రమేష్, చాడ కొమురారెడ్డి, సంగెం మండల మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కందకట్ల నరహరి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా సంఘాల నాయకులు సంధ్యారెడ్డి, అప్పాల కవిత, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ అచ్చనాగరాజు, బానోతు నర్సింహానాయక్, మెట్టుపల్లి రమేష్, ఆయా మండలాల మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# బడిబాట కార్యక్రమంలో ఇంటింటి సర్వే, గ్రామ విద్యా నమోదు

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 7:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం, పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలకు అనుగుణగా ఈ రోజు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తమ గ్రామ పరిధిలో ఇంటింటికి వెళ్లి బడివయసు కలిగిన పిల్లల వివరాలు సేకరించి, గ్రామ విద్యాపుస్తకంలో నమోదు చేయడం జరిగింది. బడివయసు కలిగి ఐదు సంవత్సరాలు ఉండి ఇంతవరకు ఏ బడిలో చేరని వారిని సమీపంలో గల ప్రభుత్వ పాఠశాలలో చేర్చడం, పాఠశాల చదువును ఏదైనా కారణంతో మధ్యలో ఆపేసిన పిల్లలను వారి వయసుకు తగిన తరగతిలో చేర్చడం, పదనాలుగు సంవత్సరాల వయసు పైబడి అర్ధంతరంగా చదువు మానేసిన వారిని ఓపెన్ స్కూల్లో నమోదు జరిగేలా చూడటం,శారీరక వైకల్యం చేత పాఠశాలకి దూరంగా ఉన్నవారిని భవిత కేంద్రంలో నమోదు జరిగేలా ప్రయత్నం చేయడానికి ఈ గ్రామ విద్యా నమోదు పుస్తకం ఉపయోగ పడుతుంది.నేడు, శనివారం రోజున 372 పాఠశాలలో ఉపాధ్యాయులు ఈ ఇంటింటి సర్వే చేసి అప్డేట్ చేయటం జరిగిందని సెక్టారల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తెలిపారు

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించాలి

*ప్రభాతవార్త సుబేదారి:*

ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద మంజూరైన లబ్ధిదారులందరూ ఇండ్ల నిర్మాణ పనులను రెండు రోజుల్లో ప్రారంభించాలని హనుమకొండ జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ ధారావత్ రవీందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజులపాటు మంచి రోజులు ఉన్నందున జిల్లాలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు 9వ తేదీ నాటికి ఇండ్ల నిర్మాణాలకు ముగ్గులు పోసుకొని పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాలో సామూహిక ముగ్గులు 9 వ తారీకున అన్ని ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభోత్సవం కావాలని జిల్లా కలెక్టర్ ఆదేశించినట్లు హౌసింగ్ పీడీ ప్రకటనలో వివరించారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం సాయం

*గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త*

పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన హెచ్చు కృష్ణ అనే యువకుడు అనారోగ్యం కారణంగా ఇటీవల మృతి చెందగా అదే కాలనీకి చెందిన బిఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బోడ ఎల్లయ్య ఆధ్వర్యంలో శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి బియ్యం సాయంగా అందజేసారు. కార్యక్రమంలో చీదురు వెంకన్న, సంపంగి రాములు, సూరయ్య, యాకయ్య, సాంబయ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయులు బడి బాటలో వినూత్న ప్రచారం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:** వెంకటాపురం మండలంలోని అన్ని గ్రామాలలో బడిబాట కార్యక్రమం రెండో రోజు కొనసాగుతుందని మండల విద్యాశాఖ అధికారి జి వి వి సత్యనారాయణ అన్నారు.ఈ సందర్భాగా అయన మాట్లాడారు..బడిబాట ఆయా ఆవాస ప్రాంతంలో బడి ఈడు పిల్లలను గుర్తించడం కోసం ఇంటింటి సర్వే ఉపాధ్యాయులు చేస్తున్నారన్నారు. బి సి మర్రిగూడెం లో జరుగుతున్న సర్వేను సందర్శించి పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాటా్ల్లదారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లి తండ్రులకు సూసించారు. ప్రభుత్వ పాఠశాలలలో అన్ని రకాల వసతులు కల్పిస్తూ గుణాత్మక మైన విద్యను అందిస్తున్నామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్యామల,సహుపద్యాయులు టి కామేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనారు...వెంకటాపురం మండలం లోని ఎంపియుపిఎస్ బెస్త గూడెం పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం రెండో రోజు నిర్వ హించారు. ప్రభుత్వ పాఠశాలలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైనవిద్యను అందిస్తున్నారన్నారు. బడి ఈడు పిల్లలు గుర్తించేందుకు ఇంటింటి సర్వే




నిర్వహించారు. అదే క్రమంలో కొమరెల్లి వెంకన్న వేడుక జరుగుతుంది. ఆ వేడుక ను ఉపాధ్యాయులు బడి బాట విన్నూతన ప్రచారం నిర్వ హించారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.బడిబాట కార్య క్రమంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు టి పుష్పలత, ఉపాధ్యాయులు ఎస్ కృష్ణారావు,వై ఉషారాణి,ఎస్ సురేష్, కె రమణ,ఎల్ రాజు,జి రవి,జె కళ్యాణి పాల్గిన్నారు.

# సీనియర్ జర్నలిస్ట్ భూక్య సునీల్ మృతి టిడబ్ల్యూ జె ఏ కు తీరని లోటు

ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బాణోత్ వెంకట్ నాయక్

నివాళులర్పించిన మాజీ ఎంపీ సీతారాం నాయక్



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో,ప్రభాత వార్త** సీనియర్ జర్నలిస్ట్ భూక్య సునీల్ మృతి టి డబ్ల్యూ జె ఏ కు తీరని లోటు అని రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ వెంకట్ నాయక్,మాజీ ఎంపీ సీతారాం నాయక్ అన్నారు. ములుగు మండలం లోని కోడిశాల కుంట గ్రామంలో భూక్య,సునీల్ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు. వెంకట్ నాయక్,మాజీ ఎంపీ మాట్లాడుతూ సునీల్ కుటుంబానికి ట్రైబల్ జర్నలిస్టులు అండగా ఉంటుందన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులుగా ప్రతి ఒక్కరికి మనో ధైర్యం గా ఉండే వారన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేసి మేమున్నాము అనే భరోసా కల్పించే విధంగా మనం వారి కుటుంబానికి అండగా నిలబడాలని అన్నారు. 12వ తేదీ న సునీల్ కుమార్తె పేరు మీద 50వేల రూపాయలు ఫిక్స్డ్ డిపాజిట్ చేయాలని సంకల్పంతో ప్రతి ఒక్కరి సహకరించాలని కోరారు. అందరి సహకారంతో ముందుకు సాగాలని కోరుకుంటున్నా అన్నారు.ఈ కార్యక్రమం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ములుగు జిల్లా అధ్యక్షులు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠరెడ్డి. పుట్ట లక్ష్మణ్.

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :** ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మణికంఠరెడ్డి.పుట్ట లక్ష్మణ్ ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని. ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ములుగు జిల్లా కేంద్రంలో గిరిజన యూనివర్సిటీ స్థలం కేటాయించారు. కానీ ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు కాబట్టి వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి గిరిజన యూనివర్సిటీ అభివృద్ధి పనులను ప్రారంభించి విద్యార్థులకు



న్యాయం చేయాలని అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. లేని ఎడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, జిల్లా నాయకులు నారా దిలీప్, అనుముల రాజకుమార్, వేణు, శరత్,నవీన్, రమేష్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనగర్ లో ఇంటింటా సర్వే

**ములుగు, జూన్ 8, ప్రభాతవార్త :**



బడిబాట కార్యక్రమంలో భాగంగా ములుగు మండలంలోని శ్రీనగర్ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటా బడిబాట సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, రాగి జావా వారానికి మూడు కోడిగుడ్లు పిల్లలకి అందించి వారి శారీరక మానసిక అభివృద్ధికి తోడ్పడుతున్నట్లు ఆయన వివరించారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

మల్లంపల్లి మండల పార్టీ అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్..

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :** మల్లంపల్లి మండల కేంద్రంలోని ముస్లింల త్యాగాల ప్రతికైనా బక్రీద్ పండుగ రోజున ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులందరికీ టిఆర్ఎస్ పార్టీ మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్లంపల్లి టౌన్ అధ్యక్షులు చిదర సంతోష్, మాజీ ఎంపిటిసి మాచర్ల ప్రభాకర్, మండలం యూత్ అధ్యక్షులు మొర్రి రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

కెవిపిఎస్ ములుగు మండల కార్యదర్శి జన్ను దేవేందర్

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :**



భూపాల్ నగర్ గ్రామంలో వర్షాకాలం వస్తే రోడ్లన్నీ బురద మాయమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడిన పరిస్థితులు ఎన్నో ఉన్నాయని కుల వివక్ష పోరాట సమితి ములుగు మండల కార్యదర్శి జిన్ను దేవేందర్ అన్నారు. మళ్లీ ఇప్పుడు వర్షాకాలం రాబోతుందని వెంటనే గ్రామం లో ఉన్న అన్ని అంతర్గత రోడ్లలో బురదమయం కాకుండా చూడాలని గ్రామపంచాయతీ కార్యదర్శి గతంలో పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ నిధుల కొరత వలన రోడ్ల నిర్మాణం జరగలేదని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ నిధిలో నుంచి ఇప్పుడు ఎస్సీ కాలనీ లో ప్రస్తుతం రోడ్డు బురదమయం కాకుండా 50 మీటర్ల వరకు గ్రామ కార్యదర్శి. రోప్సహ సహకారంతో 25 నుండి 30 ట్రిప్పు ల మట్టి రోడ్డు పోపించడం జరిగింది ఇదివరకు గత ఐదు సంవత్సరాల నుండి గ్రామసభలో ఎన్నిసార్లు తీర్మానం పెట్టిన పోయని మట్టిని కెవిపిఎస్ సంఘం పోరాట ఫలితంగా మట్టి రోడ్డు పోయించడం జరిగిందనీ పేర్కొన్నారు. ఈ రోడ్డు నునిగంటి రమాదేవి ఇంటికాడ నుండి 50 మీటర్ల దూరం. నునిగంటి రాజమల్లు ఇంటి వరకు పోయించడం జరిగింది. ఇలాగే గ్రామంలో ఉన్న మిగతా కాలనీలో కూడా రోడ్లు బురదమైన కాకుండా ప్రజలు ఇబ్బంది పడకుండా పంచాయతీ అధికారులు చొరవ తీసుకోని రోడ్ల నిర్మాణం చేపట్టాలని కెవిపిఎస్ గా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నునిగంటి సదయ్య పాల్గొనడం జరిగింది.

## ముస్లింలకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు ..

మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను,

సోదర భావాన్ని పెంపొందించుకోవాలి

**ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు వంగ రవి యాదవ్



ముస్లిం సోదర, సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ హిందూ ముస్లిం అంత కలిసి సోదరభావంతో ఉండేవాళ్ళం అని, కానీ కొన్ని రాజకీయ పార్టీలు వాటి మనుగడ సాగించడం కోసం, రాజకీయ అభివృద్ధి కోసం హిందూ, ముస్లింల మధ్యన గొడవలు పెడుతూ అధికారంలోకి వస్తున్నారని, అందలం ఎక్కుతున్నారని అన్నారు. భారత రాజ్యంగంలో అన్ని కులాలు, మతాలు సమానం అని, బిన్నత్వంలో ఏకత్వం మన దేశం అని అన్నారు. మన రాజ్యంగాన్ని లెక్క చెయ్యని మత తత్వ పార్టీలు కులాల, మతాల మధ్యన చిచ్చు పెడుతూ మతం పేరుతో మారణ హోమం చేస్తున్నారని అన్నారు. మతం కన్నా మానవత్వం మిన్న అని, బక్రీద్ పండుగ అంటే త్యాగం, భక్తి, విశ్వాసానికి ప్రతీక అని, మహమ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతను, సోదర భావాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ తో పాటుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరూ పాల్గొన్నారు.

# రైతులను దగా చేస్తున్న కార్పొరేట్ కంపెనీలు

### రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి......

వాజేడు ప్రభాత వార్త

రైతులను కార్పొరేట్ కంపెనీలు, ప్రభుత్వాలు దగా చేస్తున్నాయని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వెంకటరెడ్డి ఆరోపించారు. శనివారం జగన్నాధపురం గ్రామంలో జరిగిన రైతు సంఘం మండల రెండవ మహాసభలో తుమ్మల వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రాల్లోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేస్తున్నాయని ఏజెన్సీ ప్రాంతాల్లో కార్పొరేట్ బావల జాతి సంస్థలకు సంబంధించిన కంపెనీలు వచ్చి రైతులను మోసం చేస్తుంటే అట్టి కంపెనీలపై చర్యలు తీసుకోకపోగా కంపెనీల పక్షానే మాట్లాడుతున్నారని ఇప్పటివరకు పూర్తి స్థాయిలో మొక్కజొన్న రైతులకు సరైనటువంటి న్యాయం చేయలేదని వరి బాండ్ సాగుచేసిన రైతులకు కూడా నష్టపరిహారం ఇవ్వడంలో విఫలమయ్యారని అట్టి రైతులు జిల్లా కలెక్టర్ ఐటిడిఎ పి ఓ లకు అనేకసార్లు మొరపెట్టుకున్న ఏమాత్రం ప్రయోజనం లేదని అరకొర రైతులకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంటున్నారని వారు మాట్లాడుతూ అన్నరు కంపెనీ వ్యవసాయం జరిగే ముందే రైతులు కంపెనీ అధికారుల సమక్షంలో జరగాల్సి న ఒప్పందం జరగకపోవడం వలన ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ప్రభుత్వం అధికారులు చోద్యం చూడడం వల్లే ఇవి పునరావృతం అవుతున్నాయని వారు మాట్లాడుతూ విమర్శించారు భవిష్యత్తులో అయినా ఇట్లాంటి కంపెనీలు వచ్చినప్పుడు అధికారులు




పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని సరైన అగ్రిమెంట్ తోటే వ్యవసాయం జరిగేలా చూడాలని లేనియెడల రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని వారు మాట్లాడుతూ ఉన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి రైతుల నడ్డి విర్చాలని ప్రయత్నం చేస్తుందని సంవత్సర కాలంగా పోరాటం చేసి ప్రభుత్వం వైపు నుంచి హామీ పొందినప్పటికీ వాటి అమలుకు మోడీ ప్రభుత్వం పూనుకోవడం లేదని ఇంకా నల్ల చట్టాల్ని అమలు చేయాలని చూస్తుందని రైతులు మరోసారి ఆందోళన బాట పట్టడం తప్పదని వారు మాట్లాడుతూ ఉన్నారు ఈ కార్యక్రమంలో గౌరారపు చంద్రశేఖర్ గజ్జల సుధాకర్ , చెన్నూరి నాగభూషణం కారం రవీందర్ పీర్ల లక్ష్మయ్య కొవ్వూరి సాయి కృష్ణమూర్తి అశోక్ కుర్సం నాగలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లలో కాంగ్రెస్ నాయకుల చేతివాటం: బీజేపీ

మంగపేట జూన్7, ప్రభాత వార్త.

మంగపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పేరుతో మంగపేట మండల కాంగ్రెస్ నాయకులు పేదల వద్ద నుండి వేలాదిగా డబ్బులు వసూళ్లు చేస్తున్నారని బీజేపీ నాయకులు ఆరోపించారు. శనివారం మంగపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకున్న విలేకరుల సమావేశంలో మండల అధ్యక్షులు, మండల కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రావుల జానకిరావు మాట్లాడుతూ ఇటీవల ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన లబ్ధిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుల చేతివాటం ఇంతా,అంతా అని చెప్పేవిధంగా లేదన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాబోతున్నా ఇచ్చిన హామీలు తుంగలో తొక్కి అనవసరపు విషయాలను మీడియా ముందు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల మైండ్ డైవర్ట్ చేస్తు ఇచ్చిన హామీలను (పథకాలను) అమలు పరచకుండా తప్పుదారి పట్టిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు మొదటి విడతలో హామీ ఇచ్చిన ప్రకారం అర్హులకు వారి అకౌంట్లో డబ్బులు వేసి నాణ్యతా పరంగా ఏ ఒక్క ఇల్లు కట్టించిన దాకాలు ఎక్కడైనా చూపించగలరా కాంగ్రెస్ నాయకులారా ఇది గాక గ్రామాలలో గడిచిన 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని తప్పుబడుతున్న నాయకులారా గ్రామాల అభివృద్ధికై ఎన్ఆర్ఈజీఎస్ కింద గల్లి గల్లి లో సిసి రోడ్లు నిర్మాణం, రోడ్ల పక్కన ఎల్ఈడీలతో కూడిన వీధిలైట్లు పెట్టించడం, సైడ్ డ్రైనేజీలు కట్టించడం, ప్రతి మహిళకు గౌరవం దక్కేలా మరుగుదొడ్ల నిర్మాణం, ఉజ్వల పథకం ద్వారా గ్యాస్ పంపిణీ, ఉపాధి హామీ పథకం కింద పేదలకు నిత్యము పనులు, పల్లె ప్రకృతి వనాలు, గ్రామ గ్రామాన హరితహారం కింద మొక్కల పెంపకం, సుకన్య సమృద్ధి యోజన పథకం, పీఎం ఎస్బిఐ, పిఎంఏపివై పీఎం జె జె వై గ్రామ పంచాయతీలలో నేరుగా కేంద్రమే నిధులు వేయడం, గ్రామ పంచాయతీలు నిధులు తోటే స్వచ్ఛభారత్ కింద ఇంటింటి చెత్త సేకరణ, సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్ లలో పారబోయడం, స్మశాన వాటిక కట్టించడం, పల్లె ప్రకృతి వనాలు మొక్కలకు నీళ్లు అందించడం కొరకు బోర్లు వేయడం, సీజన్ వైజ్ గా వచ్చే వ్యాధుల దృష్ట్యా నిత్యము శాని టైజర్ చేయించడం, ఇప్పుడు రాబోయే వర్షాకాలం దృష్ట్యా నిరుపేదలు బాధపడకుండా ఉండడం కోసం ఒకేసారి మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ, వీటితోపాటు నిత్యము ఏదో ఒక పనిమీద ఉమ్మడి జిల్లా అయినటువంటి వరంగల్ మహానగరంకు వెళ్లడం గతంలో 6 గంటల ప్రయాణం పట్టేది కానీ ఇప్పుడు మూడు గంటలలో ప్రయాణం చేసే విధంగా వరంగల్ నుండి ఏటూర్ నాగారం వరకు నేషనల్ హైవే 163 రహదారిపై ఫోర్ వే సెంట్రల్ లైటింగ్ ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందని మరిచిపోయి ధమాట్లాడుతున్న నాయకులకు ఇకనైనా కనువిప్పు కలగాలని, ఇంటి దొంగే దొంగా దొంగా అన్నట్టు మాట్లాడడం దురుష్టకరమని మండిపడ్డారు. వీటితోపాటు తెలంగాణ ప్రజలు అహర్నిశలు కష్టపడి పండిస్తున్న రైతు అన్నలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా మద్దతు ధరలను ప్రకటిస్తూ రైతుల కష్టాల్లో నిత్యము వెన్నుదన్నుగా నిలుస్తున్న ప్రభుత్వాన్ని తప్పు పడతారా కొంచమైనా సిగ్గుండాలని బిజెపి డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావుల జానకిరావు, జిల్లా కార్యదర్శి పోదెం రవీందర్, మాజీ మండల అధ్యక్షులు యరంగారి వీరన్ కుమార్, సీనియర్ నాయకులు రామిడి సురేష్ పటేల్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లికొండ సాంబయ్య, ఈర్ల మధుసూదన్, ఎలక్ట్రానిక్ మీడియా మండల ఇన్చార్జ్ ఎంబడి నవీన్ కుమార్, మండల యువమోర్చా అధ్యక్షులు మూతి రవి, మండల కార్యదర్శిలు కాసర్ల మల్లారెడ్డి, దిడ్డి రమేష్, ఈర్ల మధుసూదన్, మొదలగు వారు పాల్గొనడం జరిగింది.



# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త.

మండల పరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలను శనివారం ముస్లింలు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే నూతన దుస్తులు ధరించి, పసర 163 వ జాతీయ రహదారి గుండ్ల వాగు బ్రిడ్జి సమీపంలో ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గోవిందరావుపేట, చల్వాయి, గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. పండగ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని అన్నారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. పండగ సందర్భంగా గోవిందరావుపేట, చల్వాయి, పసర గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పసర ఎస్ ఐ అచ్చు కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో, బందోబస్తు చేపట్టారు.



# ఏటూరునాగారం వార్త

## ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

### త్యాగానికి ప్రతీక బక్రీద్



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం :** మండల కేంద్రంలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాళ్లగడ్డ ఈద్గా ఆవరణలో ముస్లింలు ఉదయం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ,అనంతరం అలాయి బలాయి చేస్తూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరిస్తూ ఈ పండుగ జరుపుకుంటా మని తెలిపారు. త్యాగం, సహనం ,విధేయ త, బక్రీద్ పండుగ ఇచ్చే సందేశం అని తెలిపారు . త్యాగనిరతని చూపడం, దాతృత్వాన్ని కలిగి ఉండటం అనే సందేశాన్ని బక్రీద్ తెలియ జేస్తుందన్నారు. బక్రీద్ సందర్భంగా పలువురు ముస్లింలు నిరుపేద కుటుంబాలకు తమ శక్తానుసారంగా దానధర్మాలు చేస్తుంటా రన్నారు. ఖుర్బాని మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేద ప్రజలకు, రెండవ భాగం బంధుమిత్రులకు, మూడవ భాగం కుటుంబ సభ్యులకు, పూర్తి నిస్వార్థంతో,సమ భావంతో వినియోగిస్తామన్నారు. ఖు ర్బానీ అంటే దైవానికి సమర్పించడం దైవం కోసం త్యాగం చేయడం గా భావిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అఫ్జల్ పాషా, చిన్నారులు పాల్గొన్నారు

## తాడ్వాయి ఆశ్రమ స్కూల్లో ఉచిత కంటి పరీక్షల క్యాంపు!..

తాడ్వాయి ప్రభాతవార్త జూన్ 07

తాడ్వాయి మండల కేంద్రము లోని ఆశ్రమ పాఠశాలలో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01;00 వరకు నిర్వహించబడునని కాంగ్రేసు పార్టి మండల కమిటి పిలుపునిచ్చింది. తాడ్వాయి మండల కేంద్రము లోని కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరినా కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు సోమవారం రోజున తాడ్వాయి మండల కేంద్రము లో నీ బాలికల ఆశ్రమ పాఠశాల లో ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01;00 వరకు ఉచిత కంటి ఆపరేషన్ ఉచిత కంటి పరీక్షలు చేయబడును.కావున తాడ్వాయి మండల ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరిన తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజు తెలిపారు. పిల్లకు , పెద్దలకు మరియు వృద్ధులకు ఉచిత వైద్య పరీక్షలు చేబడును. ఎంపిక చేసిన వారికి కంటిలోపల అద్దం (ఐవీలి) అమర్చే శస్త్రచికిత్స భోజనం మరియు వసతి సౌకర్యం ఉచితంగా శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్ వారు సమకూర్చటం జరుగుతుంది. ప్రయాణ సౌకర్యం ఉచితం. మీరు ఆసుపత్రికి వచ్చేటప్పుడు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి రావలెను. మరియు అదనంగా ఒక జత బట్టలు తెచ్చుకొనవలయును.ఒకసారి ఈ పత్రం చదివిన తరువాత మీరు మీ ప్రక్కవారికి సమాచారం అందించి అవసరమైన వారిని కూడా శిబిరం వద్దకు తీసుకురావలయును. మధ్యతరగతి వారికి మరియు ఆర్థిక స్థోమత ఉన్నవారికి నాణ్యమైన అన్ని రకాల కంటి చికిత్సలను తక్కువ వ్యయంతో చేయబడును. వివరముల కొరకు క్యాంపు నిర్వహకులను సంప్రదించండి. శంకర కంటి ఆసుపత్రి ద్వారా శస్త్ర చికిత్స చేయించుకున్నవారందరూ పున:పరీక్ష కొరకు అదే శిబిరం వద్దకు నిర్దేశించిన తేదిలో హాజరు కాగలరు. ఇతర వ్యాధులతో బాధపడుతున్నవారు, గుండెజబ్బులు, రక్తపోటు, న్యూరో మధుమేహం, మరియు ఉబ్బసం వంటి వ్యాధిగ్రస్తులు, తప్పనిసరిగా అర్హులైన వైద్యుని ద్వారా శస్త్రచికిత్సకై అర్హత ధృవపత్రం తీసుకొని అవసరమైన మందులతో పాటు రావలెను.. ఇంతకుముందు ఆపరేషన్ చేయించుకున్నవారు పాత బొమ్మల చిట్టిని (డిశ్చార్జ్ పత్రం) తీసుకొని రావలెను. ఆపరేషన్ తరువాత డాక్టర్ గారి సలహాలు, సూచనలను తప్పనిసరిగా పాటించవలెను.. ఆపరేషన్ తరువాత డాక్టర్ గారి డిశ్చార్జ్ మందులు మరియు నల్ల అద్దాలు ఇవ్వబడును.శిబిరం వద్దకు వచ్చేవారు ఆధార్ కార్డ్, ఓటరుకార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు మరియు ఫోన్ నెంబరు తీసుకురావలయును.

# ఇండ్లతో పేదోడి కళ సాకారమైంది : ఎమ్మెల్యే డా. మురళీనాయక్

**మండలంలో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన**

**ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ**

**మహిళా గ్రూపులకు రూ.1కోటి 78లక్షలచెక్కు అందచేత**

నెల్లికుదురు,జూన్ 7, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజాప్రభుత్వం ఎల్లవేళల ప్రజాసంక్షేమం,అభివృద్ధి కోసమే పనిచేస్తుందని,దానిలో బాగంగానే నేడు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్దిదారుల ఎంపిక పూర్తి చేసి ఇందిరమ్మ గృహాలకు పనుల శంకుస్థాపనలతోపాటు లబ్దిదారులకు మంజూరి పత్రాలను పంపిణీ చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని తారసింగ్ బావితండాతోపాటు మండల కేంద్రంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణ పనులకు ముగ్గుపోసి శంకుస్థాపన చేశారు.మండల కేంద్రంలోని ఓ పంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. మురళీనాయక్



మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు కావాలని,నెల్లికుదురు మండలంలోని వివిధ 563 గ్రామాల లబ్దిదారులకు గాను మొదటి విడుతలో 262మంది అర్హులైన లబ్దిదారులనే గుర్తించి గృహాలను నిర్మించుకునేందుకు మంజూరి పత్రాలను అందచేస్తున్నామన్నారు.ఇండ్ల నిర్మాణం ప్రభుత్వం నిబంధనల మేరకు 4వందలు లేదా 6వందల స్వేర్ పీట్ల మేరకు నిర్మాణం చేసుకోవచ్చునని,ఆదునిక టెక్నాలజీ ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో గృహాలకు బెసిమెంట్, సజ్జలు,స్లాప్‌లెవల్ ఇలా బిల్లులు రికార్డు చేసిన 2,3రోజుల్లోనే లబ్దిదారుల ఖాతాల్లోకి ప్రభుత్వం జమచేస్తుందనన్నారు.అనంతరం మహిళా సంఘాలకు రూ.1కోటి 78లక్షల 68వేల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందచేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ బాలరాజు, తహశీల్దార్ నరేష్,ఎంపిపి పద్మ,తొర్రూరు ఎఎంసీ డైరెక్టర్లు యాకసాయిలు, మల్లేష్, నరేందర్, బాస్కర్,డిసిసి ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజి నాయక్,బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి,మాజీ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,కాసం రంజిత్‌రెడ్డి,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు మద్ది రాజేష్,పులి వెంకన్న,నలుగు హన్మంతు, గుండ్లపల్లి యాకయ్య, వెన్నం క్రాంతి,పులి శ్రీనివాస్‌లతోపాటు వివిద గ్రామాల కాంగ్రేస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధ్యక్ష,క ార్యదర్శులు,మహిళా సంఘాల మహిళలు,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె లేని తెలంగాణ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 7



సొంత ఇంటి కలను సాకారం చేస్తున్న ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అని ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ అన్నారు మండలకేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు శనివారం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు గృహ నిర్మాణం కల అని అది నెరవేర్చింది ఇందిరమ్మ ప్రభుత్వం అని ఈ పథకం ద్వారా వేలాది మందికి సొంత ఇంటికలను సహకారం చేసిందని ప్రతి ఒక లబ్ధిదారులు అధికారులు చెప్పే కొలతలతో ముగ్గు పోసి నిర్మించుకోవాలని ఇప్పుడు అంతా టెక్నాలజీతోనే పనులు అవుతాయని అందుకు అనుకూలంగా డిజిటల్ ఫోటోలతో లబ్దిదారులకు పూర్తి న్యాయం జరుగుతుందని ఇల్లు రానివారు అధైర్య పడవద్దు అని అతి త్వరలో మళ్లీ నియోజకవర్గానికి రెండవ విడత ఇండ్లు మంజూరు అవుతాయని రాబోవు కాలంలో గుడిసె లేని తెలంగాణ చేయడమే కాంగ్రెస్ లక్ష యమని తెలిపారు అంతకుముందు చిన్న ముప్పారంలో లబ్దిదారుడి ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోసి గడ్డపారతో నైతీసి లబ్దిదారునికి మంజూరు పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, ఏఎంసి డైరెక్టర్ కొట్టం రాము, జిల్లా నాయకులు భైరు అశోక్ గౌడ్, చిన్నాల కట్టయ్య, ఎంపిటిసిలు కదిరి జగన్, కాలేరు శివాజీ, మండల మహిళా అధ్యక్షురాలు ఒరె కవిత, వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి సతీష్, మామిడి జనార్ధన్, రావుల మల్లేశం, శ్రీనివాసరెడ్డి, వీరన్న నాయక్, కొయ్యడి యాకాంతం, భైరు శ్రీనివాస్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జీ.నాగయ్య**

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జీ.నాగయ్య అన్నారు. సిపిఎం జిల్లా స్థాయి శిక్షణ తరగతులు రెండో రోజు పట్టణంలో గ్రీన్ రిసార్ట్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు పోరాటాలే మార్గమని అన్నారు. కేంద్రంలో మోడి నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు, మతాల మధ్య చీలిక తీసుకువచ్చి విద్వేషాలు రెచ్చగొట్టి పాలన సాగిస్తున్నదని, దేశంలో ప్రజల ప్రజాస్వామిక హక్కులు కాలరాసి నియంతృత్వ పాలన తీసుకురావడానికి బిజెపి నాయకత్వంలోని మోడి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలను సాగించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తుందని, ప్రధానంగా రైతు రుణమాఫీ, రాజీవ్ యువ వికాసం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అమలు చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, నలిగంటి రత్నమాల, సింగారపు బాబు, భూక్య సమ్మయ్య, కోరబోయిన కుమారస్వామి, నమిండ్ల స్వామి, ముంజాల సాయిలు, అరూరి కుమార్, హన్మకొండ శ్రీధర్, బోళ్ల సాంబయ్య, ఎండి.బషీర్, వి.దుర్గయ్య, యార ప్రశాంత్, పట్టణ కమిటీ సభ్యులు మండల, ఏరియా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




తొర్రూరు వార్త

## ఇందిరమ్మ లబ్దిదారుల్లో అనందం

నెల్లికుదురు,జూన్ 7,ప్రభాతవార్త



పేదలకు అండగా కాంగ్రేస్ ప్రభుత్వం నిలుస్తుందని,ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో పేద ప్రజల కండ్లలో ఆనందం చూస్తున్నామని మండలంలోని బోటిమీది తండ కాంగ్రేస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జాటోతు వీరన్ననాయక్ అన్నారు.బోటిమీద తండాకు చెందిన పేదలు బానోతు అఖిల భర్త రాజు,జాటోతు సునిత భర్త వీరన్న,జాటోతు శారద భర్త జగన్,వాంకుడోత్ ధన్ భర్త మంగ్యా,వాంకుడోత్ బుల్లి భర్త బోజ్యా,ఇస్లావత్ బుజ్జి భర్త రాములు,జాటోతు స్వరూప భర్త లింగ్యాలకు 7గురికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన సందర్భంగా మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే డా. మురళీనాయక్ చేతుల మీదుగా ఇండ్ల మంజూరి పత్రాలను అందుకున్న లబ్దిదారుల్లో అంతులేని అనందం చూశాం అన్నారు.పేదోళ్ల కళ నేడు ఇందిరమ్మ గృహాలతో నేరవేరినట్లైందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి చుక్కల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా బక్రీద్ పండుగ

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 7



ఈదుల్ అజ్ హా లేదా బక్రీద్ పండుగను అల్లాహ్ ఆదేశం ప్రకారం ఇబ్రాహీం ప్రవక్త తనకుమారుడైన ఇస్మాయిల్ ను బలి ఇవ్వదాని తీసుకెళ్ళే సాంప్రదాయాన్ని స్మరిస్తూ ప్రపంచంలోని ముస్లింలు బక్రీద్ పండుగను జరుపు కొంటారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ముస్లింలు శనివారం ఊరు చివరన గల ఈద్గా వద్ద ఈదుల్ అజ్ హా ప్రార్థనలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మజీద్ ఏ అక్సా మోలిసాబ్ అబ్దుల్ రహమాన్, సదర్ ఎండి నబి, నాయిబ్ సదర్ ఎండి అమీర్, కమిటీ సభ్యులు తాజుద్దీన్ ఖాన్, యాకుబ్ పాషా, ఖలీల్, రహీం, సలీం, అబ్దుల్ హకీం, జలీల్,జుల్ఫేకర్ మరియు ముస్లిం సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాలకు విహార యాత్రలకు ప్రత్యేక బస్సులు

నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త

పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ఆర్టీసి టూర్ ప్యాకేజీలను ప్రజలు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ కోరారు. 1. భద్రాచలం, పర్ణశాల, కిన్నెరసాని, మల్లూరు బొగత జలపాతం. 2. కొమురవెల్లి- వేములవాడ, గొండగట్టు, ధర్మపురి, గుండెంగుట్ట, 3. నాగార్జునసాగర్, స్వర్ణగిరి, యాదగిరిగుట్ట, 4. పంచారామాలు అమరావతి, ద్రాక్షారామం, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, విజయవాడ. 5. విజయవాడ, ద్వారాకాతిరుమల, భద్రాచలంకి 40మంది ప్రయాణికులు ఉంటే మీరు కోరుకున్న ప్రదేశాలకు బస్సులను నడుపడం జరుగుతుందని తెలిపారు. వివరాలకు 9959226052, 9866373825, 9989038476 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

# త్యాగానికి, ప్రేమకు ప్రతిరూపం బక్రీద్

## మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి ఖిలా

వరంగల్.. జూన్ 7,ప్రభాతవార్త:

శనివారం నాటి బక్రీద్ పండుగను పురస్కరించుకొని వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ ఈద్గాలో నిర్వహించిన ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి.మైనార్టీల సంక్షేమానికి, అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో



పనిచేస్తున్నదని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి



అన్నారు.నేడు బక్రీద్ పండుగను పురస్కరించుకుని వరంగల్ నగరంలోని ఎల్బి నగర్, మట్టేవాడ, ఖిలా వరంగల్ ఈద్గాలలో నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా మురళి గారిని ముస్లిం మత పెద్దలు శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, బక్రీద్ అనేది త్యాగానికి ,విశ్వాసానికి అల్లాహ్ కి విధేయతకు ప్రతీక అని కొండా మురళి అన్నారు .తమ కుటుంబ సభ్యుడిగా భావించి తనను ఈద్గా ప్రార్థనా కార్యక్రమాలకు ఆహ్వానించిన ముస్లిం మత పెద్దలకు, ఈద్గా కమిటి సభ్యులకు, ప్రజలకు కొండా మురళి ధన్యవాదాలు తెలిపారు. మైనార్టీలకు దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో తెచ్చిన రిజర్వేషన్ల వల్ల ఎందరో ముస్లింల జీవితాలు బాగుపడ్డాయని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పునరంకితమైందని చెప్పారు. మైనార్టీల కోసం విద్యా,ఉపాధి, ఆరోగ్య రంగాల్లో అనేక పథకాలు ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పలు రంగాల్లో ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను నేను మంత్రి కొండా సురేఖ కలిసి సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు శాయశక్తులా కృషిచేస్తామని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తెలిపారు.




## బక్రీద్ సంబరాల్లో ముస్లిం సోదరులు

భీమదేవరపల్లి జూన్ 7 ప్రభాతవార్త;



కొత్త పల్లి గ్రామంలో ముస్లిం సోదరులు బక్రీద్ సంబరాలు జరుపుకున్నారు. శనివారం రోజున బక్రీద్ ఈద్ ఉల్ ఆదా ను కబ్రిస్తాన్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఒకరినొకరు పలకరించుకుంటూ ఆలైబలై తీసుకుంటూ ములీల్ సాబ్ సాదిక్ పాషారు కలిసి సంతోషంగా మధ్యన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం పుర ప్రముఖులు మహమ్మద్ రషీద్ మహమ్మద్ రియాజుద్దీన్ రఫీ నిజాముద్దీన్ అప్సర్ తలహా బేగ్ యాకూబ్ అహ్మద్ బాషా యాకూబ్ అజారుద్దీన్ కాజా మియా షేక్ ఆఫీస్ హరీష్ అజీజ్ ఆదిల్ అజ్జి రియా ముద్దీన్ రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు

## జేఈఈ స్టేట్ ర్యాంకర్ గోలి సింధుజా కు గ్రామస్తుల ఘనసన్మానం

### ప్రతి విద్యార్థి సింధుజాను స్ఫూర్తిగా తీసుకోవాలి

### పేదరికాన్ని జయించిన నిరుపేద విద్యార్థిని గోలి సింధుజ

### సెర్ప్‌డిఆర్డిఏ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య

### జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రమేష్

వరంగల్ కలెక్టరేట్ జూన్ 7 ప్రభాతవార్త:




నల్లబెల్లికి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గోలి సింధుజా జేఈఈ అడ్వాన్స్ లో స్టేట్ సెకండ్ ర్యాంక్, ఆల్ ఇండియా ఎస్సీ కేటగిరీలో 336 ర్యాంకు సాధించడం చాలా గర్వకారణం అని, ప్రతి విద్యార్థి సింధు జాను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నంత చదువుల్లో రాణించాలని డిఆర్డిఏ సెర్ప్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ గోలి కొమురయ్య నల్లబెల్లి జెడ్పిహెచ్ ప్రధానోపాధ్యాయులు రమేష్ లు అన్నారు. శనివారం మండలంలోని నల్లబెల్లి ప్రభుత్వ పాఠశాల ఆవరణంలో గోలి సింధు జాను, ఆమె తల్లిదండ్రులు కవిత బాబులను ఉపాధ్యాయులు గ్రామస్తులు పూలమాలలు, శాలువులతో ఘనంగా సన్మానించారు. ముందుగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల ఉపాధ్యాయులు గ్రామైక్య సంఘాల ప్రతినిధుల సమన్వయ సహకారంతో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో గోలి కొమురయ్య, హెచ్ఎం రమేష్ లు మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన సింధుజా ఐదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యనభ్యసించి, జేఈఈ అడ్వాన్స్ ఫలితాల్లో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించ



డం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ చెంగళ్ల శ్రీలత ఉపాధ్యాయులు టి కుమారస్వామి శ్రీనివాస్ వెంకటేష్ పిఎస్ ప్రధానోపాధ్యాయులు కర్ర వివో ఏలు కొండేటి సుమన్, అనిత వినోద్ వివో ప్రతినిధులు అంబాల మానస తక్కలపల్లి వనిత, కరోబార్ సుధాకర్ ఆశ వర్కర్లు పూలమ్మ రజిత పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండగ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుసేన్

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం),ప్రభాత వార్త:



వెంకటాపురం మండలంలో ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదినం ఘనం గా నిర్వహించుకున్నారు.ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడారు. సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుండీ జనవాళిని జాగృత పరుస్తూ సన్మార్గం లో నడిపించడానికి ముస్లిం ల ఆరాధ్య దైవం అల్లా ఎనభై వేల మంది ప్రవక్తలను భూ మండలానికి పంపినట్లు వారి పవిత్ర గ్రంథం లో పేర్కొన్నట్లు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా చెప్పుకునే బక్రీద్ పండగ మండలం లో అత్యంత ఘనంగా నిర్వహించామన్నారు. వైస్ ఎంపీపీ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ బక్రీద్ పండగ జరిగినట్లు ముస్లిం సోదరులు తెలిపారు. సయ్యద్ హుసేన్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వరించడానికి ఈద్కా నిర్మాణం కోసం ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాన్ని స్థలం కోసం అడుగుతున్నా పట్టించు కోవడం లేదని ముస్లిం సోదరులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ముస్లిం,మైనారిటీల సమస్యలు పరిష్కరించాలని అధికారులకు మొరపెట్టుకున్న స్పందన లేదన్నారు.అధికారులు చొరవ చూపి ఈద్కా కోసం స్థలం ఇవ్వాలని అధికారులను కోరారు.ముస్లిం ల పవిత్ర పండగ బక్రీద్ సందర్భంగా మండలం లోని ప్రజలందరికి, పాత్రికేయులకి, అన్ని వర్గాల రాజకీయ నాయకులకు,అధికారులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం పెద్దలు సయ్యద్ షబీర్, సయ్యద్ హుసేన్, రైమాన్, అన్వర్ , తాజుద్దీన్, ముస్లిమ్ కులపెద్దలు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ గొర్రె కొమురయ్య మృతి భాదకరం

### సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్

### పార్టీ అధ్యక్షులు మహేందర్

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండలములోని ధామెర గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గొర్రె కొమురయ్య 65 మృతి చెందడం భాదకరమని మృతుడు ఐదు ఎండ్లు ఉపసర్పంచ్ ఐదు సంవత్సరములు సర్పంచి పదవి లో ఉండి గ్రామ అభివృద్ధి కోసం పాటు పడ్డారని వారు తెలిపారు.. ఇండ్లు లేని నిరుపేదలకు గ్రామంలో ప్లాట్లు ఏర్పాటు చేసిన చరిత్ర కొమురయ్య ది అని వారి మృతి బాధాకరమని సింగల్ సింగల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఈ సందర్భంగా అన్నారు కుటుంబానికి భగవంతుడు శాంతి నీ నెలకొల్పాలని ఈ సందర్భంగా వారు అన్నారు సింగిల్ విండో చైర్మన్ రవీందర్ గౌడ్ తోపాటు మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ గ్రామ శాఖ అధ్యక్షులు సాతూరి చంద్రమోళి కమిటీ మెంబర్ పిట్టల మహేందర్ బరీదుల రాజిరెడ్డి మంతుర్తి సమ్మయ్య యాదవ్ యూత్ అధ్యక్షులు మైపాల్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులు ఉన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి తోటి జర్నలిస్టుల చేయూత

### యూనియన్స్ కి అతీతంగా రూ. 35,500 ఆర్థిక సాయం అందజేత

ములుగు, జూన్ 7, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రం లో జు6 ఛానల్ లో రిపోర్టర్గా పనిచేస్తున్న ఇంచర్ల గ్రామానికి చెందిన కుంచం రమేష్ ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా, ములుగు జిల్లా లో వివిధ పత్రికలు, ఛానల్స్ లో పనిచేస్తున్న తోటి జర్నలిస్టులు రమేష్ కుటుంబానికి చేయూత అందించేందుకు యూనియన్స్ కి అతీతంగా ముందుకు వచ్చారు. ఈ మేరకు శనివారం జర్నలిస్టులు రమేష్ స్వగ్రామమైన ఇంచర్ల కి చేరుకొని ముందు గా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆనంతరం జర్నలిస్టులు రమేష్ కుటుంబ సభ్యులకు రూ. 35,500 / ల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ రమేష్ కుటుంబానికి ప్రభుత్వ పరం గా, ప్రెస్ అకాడమీ తరుపున ఆదుకునే విదంగా చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. అందుకు కావాల్సి న పత్రాలను సైతం యూనియన్ నాయకులు రమేష్ కుటుంబం నుండి సేకరించారు. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఎండీ. షఫీ అహ్మద్, బేతి సతీష్ యాదవ్, జంగిలి కోటేశ్వరరావు, దూడబోయిన రాకేష్, గాదం దేవేందర్, పోలోజు రామ్మూర్తి, గుడ్ల రాజు, బైకని నట్రాజ్, మాట్ల సంపత్, ఎనగందుల కొమురయ్య, కోరే అరవింద్, బానోత్ వెంకన్న కునూరు మహేందర్, సంగ రంజిత్, మారుతి రాజు, ఆవుల వెంకన్న, సంజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బక్రీద్ ఈద్ అల్ అదా వేడుకలు



**బచ్చన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ ఈద్ అల్ అదా వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పండుగను బచ్చన్నపేట మండలంలోని గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో, త్యాగానికి మారుపేరుగా నిర్వహించుకుంటారు. ముస్లింసోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే బక్రీదు పండుగకు చాలా పురాతన చరిత్ర చెబుతోంది. ఈ క్రమంలోనే ముస్లిం సోదరులు బక్రీద్‌పండుగను భక్తిశ్రద్ధలతో ఈద్గాలవద్దకు వెళ్లి ప్రార్థన నిర్వహించి మత పెద్దలు బోధించే బోధనలను విని తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు గావించి జంతువులను కుర్బానీ చేసి అత్యంత వైభవంగా బక్రీద్ పండుగ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు పలు పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూసుఫ్, మహబూబ్ అలీ, అయుఖాన్, జహంగీర్, సయ్యద్ సాబ్, షాదుల్లా, అజ్జు, బాబులు, అఫ్రోజ్ నాయకులు అరవిందరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జితేందర్ రెడ్డి, హరి ప్రసాద్, గాలి కృష్ణ, రమేష్,నర్రా దామోదర్ రెడ్డి, తోట్ల కృష్ణ, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోల్‌టాక్స్ రద్దుచేయాలని ఎమ్మెల్యేకు కేబుల్ ఆపరేటర్ల వినతి

**రఘునాథపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:**
కేబుల్ టీవీ ఆపరేటర్ల మీద విద్యుత్‌శాఖ వారు వేధిస్తున్న పోల్‌టాక్స్ బలవంతపు వసూలు రద్దు చేయాలని కోరుతూ రఘునాథపల్లి మండలకేంద్రంలోని ఆపరేటర్‌లు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరిని రఘునాథపల్లి మండల కేబుల్ ఆపరేటర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు బాలాపూరి రాజేందర్, ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సత్యం, కోశాధికారి ఇమ్మడి శెట్టి శివరాం, కార్యవర్గ సభ్యులు బొల్లపల్లి కుమార్, రంగు యాకయ్య, రంగు హరికృష్ణ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినరని, విద్యుత్ శాఖ వారితో మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి తీసుకువెళ్లుతానని అన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేబుల్‌టీవీ ప్రారంభం



నుండి గత 45సంవత్సరాలుగా తమ సొంత పెట్టుబడితో ప్రారంభించి ఒక పెద్ద పరిశ్రమగా ఏర్పాటు చేసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సుమారు 50వేలపైబడి కుటుంబాలు జీవిస్తున్నాయని, వీరికి ఇది జీవనోపాధిగా మారిందని, ఇప్పటివరకు ఈ పరిశ్రమకు ప్రభుత్వాలు ఎలాంటి సహాయం అందించలేదని, కేబుల్ ప్రసారాలను ఇంటింటికీ అందించుటకుగాను కరెంటు పోల్లకు వైర్లు కట్టినందుకు ప్రతి స్తంభానికి గ్రామపంచాయతీ పరిధిలో 15రూపాయలు మునిసిపాలిటీ పరిధిలో 20రూపాయలు ప్రతినెల కరెంటు బిల్లులో కలిపి బలవంతంగా వసూలు చేస్తున్నారని తెలిపారు. ఆయా గ్రామాలలో కేబుల్ ఆపరేటర్ల ఇట్టి బిల్లు వసూళ్లకు భరించలేక కేబుల్ నెట్వర్కులు మూసివేశారని తెలిపారు. ఫలితంగా కార్పొరేట్ కంపెనీలు డిటిహెచ్‌లు సన్ డైరెక్ట్ లు ప్రజల మీద నెలసరి చార్జీలు భారం మోపుతున్నాయని, ఫలితంగా వార్తా ప్రసారాలు వినోద కార్యక్రమాలలో ఎలాంటి ఆజామాసి ప్రభుత్వం చేతులలో లేకుండా పోతుంది మన తెలంగాణ సంస్కృతి కూడా కనుమరుగైపోతుందని, అలాగే దీనిపైనే ఆధారపడి జీవిస్తున్న సుమారు 50వేల కుటుంబాలు జీవనాధారం కోల్పోయి రోడ్డున పడే పరిస్థితిలో ఉన్నదన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి పోల్ టాక్స్ రద్దు చేయుటకు ప్రభుత్వాన్ని విన్నవించి మా కేబుల్ ఆపరేటర్లకు సహాయ సహకారాలు అందించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఆపరేటర్లు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందించిన సందీప్

**బచ్చన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త :**
నిరుపేద ఆడబిడ్డ వివాహానికి సామాజిక నాయకుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జిల్లా సందీప్ ఆర్థిక సహాయం అందించి కుటుంబానికి అండగా నిలిచారు. శనివారం బచ్చన్నపేట మండలకేంద్రంలోనీ ఇంద్రనగర్ నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ళ సుజాత బాలనర్సయ్యల కుమార్తె భవాని వివాహానికి కాంగ్రెస్‌పార్టీ యువ నాయకులు, సామాజికవేత్త జిల్లా సందీప్ రూ.5వేల ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. అనంతరం అమ్మాయి కుటుంబసభ్యులు జిల్లా సందీప్‌కు కృతజ్ఞతలు



తెలియజేశారు. సహాయం అందించిన జిల్లా సందీప్ మాట్లాడుతూ సంపాదించిన దాంట్లో నుండి పేదలకు తోచిన సహాయం అందించడంలోనే మనసు సంతృప్తి చెందుతుందని ఇక ముందుకూడా నిరుపేదలకు సహాయం అందించి ఆదుకోవడంలో ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి మహాత్మా చారి, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దు హరీష్, ఉపాధ్యక్షులు పోచంపల్లి నాగరాజు, నల్లగోని బాలకిషన్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, చెరుకూరిశ్రీనివాస్, కురాకుల రవి, సిరిపాటి రామదాసు, నీల రమేష్, అవదూత శ్రీనివాస్, గంధమల్ల కిష్టయ్య, కొండ హరికృష్ణ, చింతల కరుణాకర్, బొట్టు సుధాకర్, సందేల రాము, మహిళా నాయకురాలు వేణు వందన, కళ్యాణ్ రామ్, హరి బాబు, పరిధి శ్రీనివాస్, యువ నాయకులు అఖిల్ మాల, మోహన్ గౌడ్, సమ్మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాథపల్లిలోభక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

**రఘునాథపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:**
మండలంలో ముస్లింలు శనివారం భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఖిలాషాపూర్, కంచనపల్లి, ఫతేషాపూర్ గ్రామాలలో ఈద్గాలవద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలతో కూడిన నవాజ్ చేశారు. మండలకేంద్రంలో మత గురువు మోలానా నూరి, రిజ్వాన్ ఆహ్మద్ ఖురాన్‌లోని సూక్తులు, ప్రవచనాలను చదివి వినిపించడంతో పాటు త్యాగానికి ప్రతీక బక్రీద్ అని కొనియాడారు. అనంతరం ఒకరికొకరు అలాయ్.. బాలయ్ తీసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాం గ్రెస్ జిల్లా ఉపాద్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్, రఘునాథపల్లి సిఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్‌ఐ డి.నరేష్ తదితరులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మదీనా మజీద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె బషీరుద్దీన్,



మహ్మద్ రఫీ, మహ్మద్ బాషుమియా, ఇబ్రహీం పాష, దస్తగిరి, ఇబ్రహీం, అబ్బాస్, మహమ్మద్ నబి, అఫ్జల్, నవాబ్ యూసుఫ్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరం అభినందనీయం

### 300మందికిపైగా వైద్యపరీక్షలు

**రఘునాథపల్లి, జూన్ 7 ప్రభాతవార్త:**
గ్రామీణ ప్రాంతాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్ రెడ్డి అన్నారు. రఘునాథపల్లి మండలంలోని పతేషాపూర్‌లో అదే గ్రామానికి చెందిన చింత మహేష్, పయ్యావుల రఘుపతి ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్, నేత్రాలయ హాస్పిటల్ సౌజన్యంతో గుండె, కంటి, అర్థోపెడిక్, మ హిళలకు సంబంధించిన ఆరోగ్య సమస్యలపై శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్‌చందర్ రెడ్డి ప్రారంభించారు. శిబిరంలో 300మందికిపైగా వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి



ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొట్టం భాస్కర్ రెడ్డి, గాజులపాటి మహేందర్, కురుణాకర్ రెడ్డి, హయత్ అలీ, నేతాజీ, షబ్బీర్ మియా, చింత మదార్, వీరోజీ, కొంరెల్లి, ఎలందర్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త



## ఘనంగా బక్రీద్ వేడుకలు

**నర్మెట, జూన్ 7 ప్రభాతవార్త:**



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను నర్మెటముస్లిం సోదరులు శనివారంఘనంగా నిర్వహించుకున్నారు. మసీదులలో, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అలైబలైతో శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో జామియా మజీద్ అధ్యక్షుడు ఎండి అలీ ముద్దీన్, ఎండి గౌస్ ఖురేషి, రఫీ, ఖాజామీయా, సబ్సిల్ సలీం, లల్లు, షబ్బీర్, జిలాని అహమ్మద్, అఫ్జల్,అబ్దుల్లా, అజీమ్,షకిల్ పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



**తరిగొప్పుల, జూన్ 7 ప్రభాతవార్త :**
బక్రీద్ వేడుకలను శనివారం మండలకేంద్రంలోని మసీద్, ఈద్గాలో ముస్లింలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకుంటారు. కార్యక్రమంలో షర్పుద్దీన్, ఎండి యాకుబ్, బాబు, అఖిల్, అక్తర్, గౌస్, ఖలీల్, వలీ పాల్గొన్నారు.

## వడదెబ్బకు వ్యక్తి మృతి

**జనగామ, జూన్ 7 ప్రభాతవార్త :**



జనగామ పట్టణం బీరప్పగడ్డ కు చెందిన నేతి అంతయ్య(70) వడదెబ్బకు గురై శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందారు. రోజువారి పని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన అంతయ్య అస్వస్థ తకు గురై కుప్పకూలిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే జిల్లా ప్రధాన జనరల్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించి మృతి చెందినట్లు నిర్ధారించారు. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కోరారు.

## ఆడబిడ్డ పెళ్లికి ఆర్థికసాయం అందచేత

**బచ్చన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త :**



మండలకేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొమ్మెళ్ల బాలనరసయ్య, సుజాత కూతురు వివాహానికి ఆర్థిక సహాయంగా రూ.5వేలు సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటి విద్యనాథ్ అందించారు. ఆ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని తెలియజేశారు. కోడూరి మహాత్మాచారి, బాలకిషన్ గౌడ్, వేముల బాలరాజు, పిన్నింటి నారాయణరెడ్డి, గుర్రపు బాలరాజు సిరిపాటి రామదాస్, దాచేపల్లి రాజయ్య, అవధూత శ్రీనివాస్, కూరాకుల రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా నిలుస్తా

**బచ్చన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త:**
నిరుపేదలను ఆదుకోవడంలో తాను ముందుంటానని చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న అన్నారు. బచ్చన్నపేటలోనీ ఇంద్రనగర్‌కు చెందిన బొమ్మెళ్ళ సుజాత-బాలనర్సయ్యల కుమార్తె భవాని వివాహానికి రూ.5వేలు ఆర్థిక సహాయంచేసి అండగా నిలిచారు. అమ్మాయి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ కోడూరి మహాత్మాచారి, అల్వాల ఎల్లయ్య, నల్లగోని బాల కిషన్, జిల్లా సందీప్, ఎద్దు హరీష్, పోచంపల్లి నాగరాజు, చెరుకూరి శ్రీని వాస్, కురాకుల రవి, సిరిపాటి రామదాసు, నీల రమేష్, అవదూత శ్రీనివాస్, గంధమల్ల కిష్టయ్య, కొండ హరికృష్ణ, చింతల కరుణాకర్, బొట్టు సుధాకర్, సందేల రాము, వేణు వందన, కళ్యాణ్ రామ్,హరి బాబు, పరిధి శ్రీనివాస్, యువ నాయకులు, మోహన్ గౌడ్, సమ్మేశ్వర్, పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తాం

**-పిసిసి సభ్యులు పెండెం రామానంద్**

*నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త*



ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణానికి చెందిన 21వ వార్డులో మూడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో ప్రతి కుటుంబానికి ఇళ్లు అందిస్తామని, గడిచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క కుటుంబానికి కూడా ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, 21వ వార్డు ఇంచార్జి కొంకీస అరుణ, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, గండిగిరి కొంకీస కిరణ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బాలున్ని ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో శనివారం లోడే రాజు నాగమణిల దంపతుల కుమారుడు లోడే కౌశిక్-లోకేష్‌ల దోతి కట్టించుట కార్యక్రమానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, 2వ వార్డు ఇంచార్జి మాజీ ఎంపిటిసి ముత్తినేటి వెంకన్న, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మదాసి రవికుమార్, ఐఎన్‌టియుసి నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచు రవి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్, జన్ను మురళి, మాజీ వార్డు సభ్యులు గండి గిరి, 3వ వార్డు అధ్యక్షులు కోరె సాంబయ్య, పూజారి సారంగంగౌడ్, వేల్పుల కృష్ణ, అల్లంశెట్టి సోమయ్య, గాదగోని వీరసోమయ్య, లోడే పెద్ద రాజు, వింతల రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా గోవదరకు తరళిస్తున్న గోమాతలను రక్షించిన బిజెపి నాయకులు

*నల్లబెల్లి, జూన్ 7, ప్రభాతవార్త*

బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవధ కోసం తరళిస్తుండగా గోవులను బిజెపి నాయకులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించిన సంఘటన శుక్రవారం రాత్రి నల్లబెల్లి మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని ముడుచెక్కలపల్లికి చెందిన భూక్య మోతిలాల్ రెండు లేగ దూడలను ముస్లింలకు విక్రయించడానికి తరళిస్తుండగా స్థానిక బిజెపి నాయకులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మరోచోట తొమ్మిది పశువులున్నగ్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా స్వాధీనం చేసుకొని మొత్తం 11 పశువులను గోశాలకు తరళించారు.



## నర్సంపేటలో భక్తి శ్రద్దలతో బక్రీద్‌వేడుకలు

*నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త*



పట్టణంలో బక్రీద్ పండుగ వేడుకలు ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈద్గాల యంద్రు ప్రత్యేక నమాజు కార్యక్రమాన్ని మజీద్ ముఫ్టి మహబూబ్ చదివించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ప్రముఖ నాయకులు తెలంగాణ జన సమితి పార్టీ వరంగల్ జిలత్లా అధ్యక్షులు షేక్ జావిద్ ప్రార్ధనలో పాల్గొని మాట్లాడుతూ బక్రీద్ నెలలో హచ్ యాత్ర జరుగుతుందని ఈ యాత్రకు ప్రపంచ నలుమూలల నుంచి ముస్లింలు హాజ్‌యాత్రకు వెళతారని ప్రతి సంవత్సరము బక్రీద్ నెలలో మాత్రమే హజ్ జరుగుతుందని త్యాగాలకు ప్రతిరూపకం బక్రీద్ ప్రతి ముస్లిం తనలో ఉన్న చెడు అలవాట్లను విడనాడాలని, సమాజానికి తనవంతు సహాయం చేయాలని కులమతాలకతీతంగా సోదరభావం కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జమా మజీద్ కమిటీ అధ్యక్షులు నబీ కార్యదర్శి హబీబ్ అయూబ్, ఎస్‌కే. షరీఫ్, ఎస్‌కే జాఫర్, ఎండి రజాక్, ఎండి మురుషోర్, ఎండి ఖలీల్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర విద్యా విజ్ఞానిక శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

*నర్సంపేట, జూన్ 7, ప్రభాతవార్త*



రాష్ట్ర స్థాయి విద్య వైద్యానికి శిక్షణ తరగతులు ఈ నెల 9, 10వ తేదిలలో హైదరాబాద్ మియాపురంలో జరుగు తరగతులను జయప్రదం చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు అన్నారు. శనివారం నర్సంపేటలో అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక విద్యార్థులను నిర్మిస్తున్నదని రాష్ట్ర వ్యాప్త విద్యార్థి పోరాటాలలో భాగంగానే అన్ని జిల్లాలో బలమైన నిర్మాణం చేస్తున్నదన్నారు. కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గూడా సాయిరాం, సాగర్, అజయ్, చిన్ను, సుందు, హరిక తదితరులు పాల్గొన్నారు.

భద్రన్న ఆశయాలను కొనసాగిద్దాం

## -సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంధా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న

*నల్లబెల్లి, జూన్ 7, ప్రభాతవార్త*



ఆదర్శ కమ్యూనిస్టు, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా మేడపల్లి ఏరియా సీనియర్ నాయకులు నర్ర భద్రయ్య ఆశయాలను కొనసాగించాలని సిపిఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న తెలిపారు. శనివారం నల్లబెల్లి మండలం మేడపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన నర్ర భద్రయ్య భౌతిక కాయంపై రెడ్ క్లాత్ కప్పి నివాళ్లర్పించారు. అనంతరం సంతాప సభలో చంద్రన్న మాట్లాడుతూ మేడపల్లి ప్రాంతంలో కనీసం సొంత ఇల్లు లేకుండా పీడిత ప్రజల విముక్తి కోసం విప్లవోద్యమంలో తుది శ్వాత వరకు పోరాటం కొనసాగించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు, వరంగల్‌డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, అఖిల భారత ఐక్య రైతు సంఘం నర్సంపేట డివిజన్ కార్యదర్శి గట్టికొప్పుల రవి, ఉపాధ్యక్షులు దార లింగన్న, అభి, రవి, సింగనబోయిన కట్టన్న, సాంబన్న, వెంకన్న, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




## భక్తి శ్రద్దలతో బక్రీద్ వేడుకలు

*చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త*



బక్రీద్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ వేడుకను పురస్కరించుకొని స్థానిక మజీద్ వద్ద ముస్లిం మైనార్టీ మండల కమిటి అధ్యక్షుడు ఎండి అయూం అధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రాణత్యాగానికి బక్రీద్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. అలాగే మతసామరస్యాన్ని కాపాడుకుంటూ ఐక్యతను చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు వలి, యాకుబ్, పాష, బషీర్, సయ్యద్, జావిద్, తదితరులు పాల్గొన్నారు.

## నవత ఆటో యూనియన్ అధ్యక్షుడిగా వీరారెడ్డి

*చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త*



మండలంలోని అమీనాబాద్ నవత ఆటో యూనియన్ నూతన కమిటిని సభ్యులు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి అధ్యక్షునిగా మల్లాడి వీరారెడ్డి ఎన్నికయ్యారు అలాగే ఉపాధ్యక్షులుగా బండారి ఉప్పలయ్య, కోశాధికారిగా సౌరపు రాజు, సహాయ కార్యదర్శిగా బానోతు పున్యలు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల నవత ఆటో యూనియన్ అధ్యక్షులు మోడెం సురేష్, శ్రీరంగం శ్రీను, బిక్షపతి, ముల్కూరు రాజు, బండారి రాజు, అమ్మ రాజు, మునుకుంట్ల రమేష్, గుగులోతు రవి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

*చెన్నారావుపేట, జూన్ 7, ప్రభాతవార్త*

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం విస్తృతంగా పర్యటించారు. లబ్ధిదారులకు మంజూరి అయిన ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ చేపట్టారు. అలాగే గ్రామంలో ముదిరాజ్ కులస్తుల కుల దైవం పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి సైతం ఎమ్మెల్యే చేతుల మీదుగా పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల ఇంటికళ నెరవేరుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. అలాగే తరతరాలుగా వస్తున్న ఆచార సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. గుడుల నిర్మాణానికి తనవంతు సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



జయశంకర్ వార్త

# ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ప్రజలకు తెలియపరచాలి

*భూపాలపల్లి, జూన్ 07, ప్రభాతవార్త*



ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం రెండవ రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జంగేడు ఉపాధ్యాయుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 10వ తరగతిలో అత్యుత్తమ మార్కులు 551/600 సాధించిన విద్యార్థి కె. అజయ్ ను సన్మానించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విద్య ఆరోగ్యం న్యూట్రిషన్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అన్ని ప్రభుత్వ వసతి గృహాలు పాఠశాలలు విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వాటి యొక్క ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఈ అంశాలపై శ్రద్ధ పెట్టి ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను అందించాలని సూచించారు. బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న నూతన సాంకేతిక విద్య, క్రీడా, సాంస్కృతిక తదితర అంశాలను అత్యున్నత ప్రమాణాలతో ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరికి అర్థమయ్యే రీతిలో ప్రచారం నిర్వహించాలని ప్రచారంతోపాటు బాధ్యతాయుతంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు, ప్రతి ఒక్కరూ స్వయం సహాయక బృందాలు, మెప్మా తదితర మహిళా సంఘాలు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరారు. ప్రభుత్వ సూచించిన ప్రకారం జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ బడుల్లో చేరే పిల్లల హాజరు శాతం పెంచాలని ఆయన కోరారు, అనంతరం ఉపాధ్యాయులు చేపట్టిన ఇంటింటి బడి ఈడు పిల్లలను గుర్తించే కార్యక్రమంలో పాల్గొని బడి ఈడు పిల్లలు మరియు గ్రామస్తులతో చదువు యొక్క ఆవశ్యకత గురించి మాట్లాడారు విద్యార్థులను చదువు వైపు మళ్ళించే విధంగా చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి అజ్మీర దేవా, జిల్లా సామాజిక సమన్వయకర్త సామల రమేష్, క్వాలిటీ కోఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, ప్రణాళిక సమన్వయకర్త దుప్పటి రాజగోపాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జంగేడు ప్రధానోపాధ్యాయులు అశోక్ అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్వయం సహాయక బృందాలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, విద్యావంతులు, తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న కోటగిరి సతీష్ గౌడ్

*టేకుమట్ల జూన్ 07 ప్రభాతవార్త*



టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామంలో జరిగిన బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్. బక్రీద్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. సమాజంలో ప్రేమ, సౌభ్రాతుత్వం తో ఎలాంటి విభేదాలు లేకుండా ముందుకు సాగించాలని ఆకాంక్షి ంచారు. అన్ని మతాలను గౌరవించే భారతదేశ సంస్కృతిలో బక్రీద్ పండుగ విశేష పాణం కలిగి ఉందని అన్నారు. కుల మత భేదాలకు ఫలితంగా భవిష్యత్తులో కూడా ఈ సాంప్రదాయాన్ని కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దొంతుల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్, వెలిశాల మాజీ సర్పంచ్ ఏం డి కమ్రురోద్దీన్, కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి

*భూపాలపల్లి రూరల్, జూన్ 07, ప్రభాతవార్త :*



భూపాలపల్లి మండలం కొత్తపల్లి యస్ మ్ గ్రామంలో విద్యుత్ ఘాతంతో ఎద్దు మృతి చెందింది.. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం యాస శంకర్ అనే రైతు ఆవులు ఎద్దుల కు గడ్డి మేపుతుండగా కరెంట్ వైర్లు తగిలి ఎద్దు మృతి చెందింది. రైతు శంకర్ తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు ఈ ఘటనపై న్యాయం చేసి రైతుకు నష్టపరిహారం ఇప్పించాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు.

## అవార్డు గ్రహీత ఆదినారాయణకు ఘన సన్మానం

*చిట్యాల, జూన్ 7 ప్రభాతవార్త:*



ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ , కవి ,రచయిత డాక్టర్ ఆది నారాయణను అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలోని వెంకట్రావు పల్లి (సి) కి చెందిన డాక్టర్ ఆదినారాయణ కడు పేదరికంతో ఉన్నత చదువులు చదివి చదువుల తల్లిని మెప్పించారు. ఆదినారాయణ తెలుగు భాషా పరిశోధన, సృజనాత్మక సాహిత్య రంగంలో యేన లేని కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన భారతీయ భాషా పరిషత్ వారు 2025 భారతీయ భాషా సన్మాన్ యువ పురస్కారం అందిచ్చి సత్కరించింది. సాహిత్య భాషా రంగంలో డాక్టర్ ఆదినారాయణ అవార్డు అందుకొని ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు, చిట్యాల మండల, గ్రామ కీర్తిని చాటారు. ఈ మేర కు ఆయన పొందిన అవార్డును గుర్తించి, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య, జిల్లా ప్రచార కార్యదర్శి గుర్రపు రాజేందర్, అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు గోల్కొండ సురేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకుడు పుల్ల అశోక్, అఖిల భారత విద్యార్థి పరిషత్ హాస్టల్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా బార్ కౌన్సిల్ సభ్యుడు గాదే బిక్షపతి, సంఘం నాయకులు కనకం తిరుపతి, దూడపాక సర్వోత్తమ్, భువనగిరి తిరుపతి, గురుకుంట్ల కిరణ్, మాస్ రమేష్, గుర్రం తిరుపతి, దూడపాక రమేష్, ఏ కు కిషన్, కటుకూరి రాజేందర్, కండె రమేష్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం

*భూపాలపల్లి, జూన్ 07, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో సీఎం హెచ్ ఆర్ డి గా పదోన్నతి పై వెళ్తున్న సిటీ కే ఓ సి పీ టు ప్రాజెక్ట్ అధికారి వెంకట రామ రెడ్డి , ఆర్జీ టు రెస్క్యూ ఇంచార్జి గా వెళ్తున్న రాజేందర్ రెడ్డి గార్లను ఏరియా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా అధికారులు మాట్లాడుతూ బదిలీ పై వెళ్తున్న వెంకట రామ రెడ్డి, రాజేందర్ రెడ్డి ఏరియా అభివృద్ధికి చాలా కృషి చేశారని, ఇప్పుడు వారు వెళ్తున్న చోట కూడా మంచి పేరు, ప్రఖ్యాతులు తెచ్చుకోవాలని వారు కోరారు. వెంకట రామ రెడ్డి సింగరేణి అధికారుల సంఘం, భూపాలపల్లి ప్రెసిడెంట్ గా కూడా చాలా సేవ చేశారని తెలియజేశారు. రాజేందర్ రెడ్డి కూడా శ్రీశైలం రెస్క్యూ ఆపరేషన్స్ లో చాలా చురుకుగా పాల్గొన్నారని తెలియజేశారు. సన్మాన గ్రహీతలు వెంకట రామ రెడ్డి , రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియా లో మాకు అందరు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం జ్యోతి, ఓసిపి త్రీ ప్రాజెక్ట్ అధికారి బిక్షమయ్య, డాక్టర్ పద్మజ , డీజీఎం సివిల్ రవి కుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జివిల్ ప్రసాద్, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, అన్ని గనుల మరియు డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొన్నారని ఏరియా అధికార ప్రతినిధి కావూరి మారుతి తెలిపారు.

## త్యాగ నీరతికి ప్రతీక బక్రీద్

**సీఐ మల్లేష్**

*చిట్యాల, జూన్ 7 ప్రభాతవార్త;*

ముస్లిం సోదరులు జరుపుకునే పండుగలలో బక్రీద్ పండుగ అత్యంత పవిత్రమైందని, త్యాగ నీరతికి ప్రతీక గా బక్రీద్ పండుగ నిలుస్తుందని సీఐ మల్లేష్ అన్నారు. మండల కేంద్రంలోని మజీద్ ఏ కౌసర్ ఆవరణ ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ మల్లేష్ హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపి , అలాయి, బలాయి ఇచ్చారు. కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రాజ్ మహమ్మద్, మజీద్ కమిటీ అధ్యక్షుడు అజ్మీద్ మియా, కార్యదర్శి హైదర్ పాషా, ఉపాధ్యక్షుడు షఫీ పాషా, జాయింట్ సెక్రెటరీ అక్బర్, కోశాధికారి హుస్సేన్, శంషుద్దీన్, అలీ భాష, సభ్యులు అంకుష్, యూసు ఫ్, జలీల్, ఉమా ఫ్, ఆరి ఫ్, వివిధ గ్రామాల ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లి, జూన్ 07, ప్రభాతవార్త*

ఈనెల 09.06.2025 నుండి 14.06.2025 వరకు లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని భూపాలపల్లి సిఐ డి నరేష్ కుమార్ తెలిపారు. భూపాలపల్లి మండల ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కొట్టుకున్న కేసులు , చిన్న చిన్న దొంగతనాలు, భార్యాభర్తల గొడవ వల్ల ఆయన కేసులు , రోడ్ యాక్సిడెంట్ కేసులు, చీటింగ్ కేసులు , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు , ఓపెన్ డ్రింకింగ్ కేసులు , పెట్టి కేసులు, గేమింగ్ ఆక్ట్ కేసులు, భూమికి సంబంధించినకేసులుఉన్నట్లయితే వాటిని ఈ లోక్ అదాలత్ ప్రతి రోజు ఉదయం 9 గంటలకు అటెండ్ అయ్యి కాంప్రమైజ్ చేసుకోగలరు, ఫైన్ కట్టుకొని మీపై ఉన్నటువంటి కేసుని తొలగించుకోగలరు. కోర్టుకి వచ్చేటప్పుడు మీ వెంట ఆధార్ కార్డు ఫోటో మరియు ఫైన్ కు సరిపడా డబ్బులు తీసుకొని రాగలరు. ఇందుకోసం కోర్ట్ కానిస్టేబుల్ సురేష్8106191802, భూపాల్ పల్లి సీఐ నరేష్ 8712658110, ఎస్సై సాంబమూర్తి 8712658120, ఎస్సై రమేష్ 8712658121,ఎస్ ఐ శ్రీలత 8143879003 లను సంప్రదించగలరు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*భూపాలపల్లి, జూన్ 07, ప్రభాతవార్త*

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా కు అంతరాయం ఉంటుందని ఏఈ విశ్వాస్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. లెవెన్ కె.వి మంజునగర్ ఫీడర్ పై చెట్ల కొమ్మలు తీయడంతో పాటు మరమ్మతు పనుల దృష్ట్యా జవహర్ నగర్ , కే టి కే కమాన్ దారి అడ్డ, మైసమ్మ కాలనీ, కలెక్టర్ ఆఫీస్, మంజూరు నగర్, జిఎంఆర్ వెంచర్, వెంగళరావు వెంచర్, బిసి కాలనీ, మాధవరావుపల్లి, పుల్లూరు రామయ్యపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో పేదల కల సాకారం

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరితో పేదల కల సాకారమైందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం నిరుపేదలకు దబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇస్తామని వాగ్దానం చేసి మోండిచేయి చూపారని కాంగ్రెస్ ప్రభుత్వం అలా కాదని ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ.5లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇస్తున్నామన్నారు. ఆర్ధికంగా రాష్ట్ర పరిస్థితి బాగాలేకపోయినా పేదలకు ఇచ్చిన హామి మేరకు ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టిందన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వం, అధికారులు సూచించిన, నిర్ధేశించిన విధంగా ఇల్లు కట్టుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ

**-మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ముస్లింలు**

*మహబూబాబాద్ టౌన్,జూన్7,ప్రభాతవార్త:*



బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం మహబూబాబాద్ జిల్లాలోని ముస్లిం సొదరులు, మత పెద్దలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు ఆచరించి తమతమ సమీపంలోని మసీదులు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ఒకరికొకరు అలాయిబలాయ్ తీసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా తమ తమ పూర్వీకుల సమాదుల వద్ద ప్రార్ధనలు చేశారు. అనంతరం ముస్లింలు పొట్టెళ్లను బలిచ్చి అట్టి మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం బీదలకు పంచి, మరోబాగం బందువులకు ఇవ్వగా మిగిలిన బాగాన్ని వారు తీసుకుంన్నారు. ఈ రోజు దానం చేయడం వలన పాపాలు తొలిగిపోయి పుణ్యం లభిస్తుందని వారి ప్రగాఢ విశ్వాసం. ఈ వేడుకల్లో ముస్లిం సొదరులు పాల్గొన్నారు.

## అధనపు కట్నం కేసులో ఇద్దరిపై కేసు నమోదు

*మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్7,ప్రభాతవార్త:*

అధనపు కట్నం కేసులో మండలంలోని వి.ఎస్ లక్ష్మిపురం గ్రామానికి చెందిన అన్నదమ్ముల‌పై కేసు నమోదైంది. పచ్చిపాల శ్రావణి పిర్యాదు మేరకు తన భర్త పచ్చిపాల నరేష్ తన తండ్రిని అధనపు కట్నం కోసం వేదిస్తున్నాడు. అదే గ్రామంలో తన తండ్రి పేరుమీద ఉన్న రెండు ఎకరాల భూమిని కూడా తన పేరు మీద రాయాలని ఒత్తిడి తీసుకొచ్చాడన్నారు. ఇదే క్రమంలో తనను, తన తండ్రిని హత్య చేయాలనే ఉద్దేశ్యంతో పచ్చిపాల నరేష్, తన అన్న పచ్చిపాల లింగన్నలు తన తండ్రి ఇంటిమీదకు వచ్చి ఇనుప రాడ్డుతో దాడి చేశారని తెలిపింది. ఆమె పిర్యాదు మేరకు మహబూబాబాద్ రూరల్ ఎస్సై వి.దీపిక కేసు నమోదు చేసి నేరానికి ఉపయోగించిన గొడ్డలి, ఇనుపరాడ్డు, ఒక బైక్, రెండు సెల్‌ఫోన్‌లు, స్వాదీనం చేసుకొని జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించారు.

## మండలంలో ఘనంగా త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం


*గార్ల, జూన్7 ప్రభాతవార్త:*



మండలంలోని వివిధ గ్రామాలలో ముస్లీం సహోదరులు శనివారం భక్తిశ్రద్ధలతో త్యాగానికి ప్రతీక ఈదుల్ అద్‌హ (బక్రీద్) పర్వదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ఆనవాయితీ ప్రకారం తెల్లవారు జామున మండల కేంద్రంలోని మసీదులో ప్రార్ధనలు, అనంతరం ఈద్గాలో ముస్లీం సహోదరులు మత గురువు ఆద్వర్యంలో సాముహికంగా ప్రార్ధనలు చేశారు. బక్రీద్ పర్వదినాన మక్కాలో నమాజ్ చేయడం ముస్లీంలు పవిత్రంగా భావిస్తారు. ఆనవాయితీ ప్రకారం సంపన్న కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమంది అన్ని పొట్టేల్లు బలి ఇవ్వాలి వాటి మాంసాన్ని 3భాగాలు చేసి ఒకభాగం తమ కుటుంబసభ్యుల కోసం, రెండవబాగం ఇరుగు పొరుగు, బంధుమిత్రులకు, 3వభాగం పేదలకు, ఫకీర్‌లకు, దానంచేయడం ఆనవాయితీ. ఉదయాన్నే నమాజ్ అనంతరం ముస్లీం సహోదరులు ఖుర్బాని ఇచ్చి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మసీదు ఇమామ్ వసీం అక్రం బక్రీద్ విశిష్టతను వివరించారు. సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, మాజీ జడ్పిటిసి జాటోత్ జాన్సిలక్ష్మి, మాజీసర్పంచ్ అజ్మీర బన్సిలాల్, మాజీఎంపిపి భట్టు నాగరాజు, మూడ్ శివాజీచౌహన్, మాళోత్ వెంకట్‌లాల్, మాజీ వైస్‌ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, మాజీఎంపిటీసి శీలంశెట్టి రమేష్, అన్ని పంచాయితీల మాజీసర్పంచ్‌లు, వివిద పార్టీల నాయకులు, వార్డుమెంబర్లు హిందువులు, ముస్లీం సహోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమలో జమామసీదు అద్యక్ష, కార్యదర్శులు మహ్మద్ షఫియుద్దిన్, షేక్ బుడాన్, కమిటి సభ్యులు షేక్ మౌలానా, షేక్ యాకూబ్‌జాని, మహ్మద్ జిలానీ, మహ్మద్ హైమద్, షేక్ సత్తార్, మహ్మద్ ఖదీర్‌బాబా, షేక్ యాకూబ్‌పాష, షబ్బీర్‌ఖాన్, షేక్ అప్జల్, తదితరులున్నారు.

## నూతన నిర్మాణ ఆలయ ద్వారం ఆర్చీగోపురం ప్రారంభం

*గార్ల, జూన్7 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన ఆలయ ద్వారం ఆర్చిగోపురంను దాతలు ప్రారంభించారు. తొలుత ఆలయంలో అమ్మవారు, స్వామివారలకు అర్చకులు రామాయణం అచ్యుతా చార్యులు వేదమంత్రోత్స రణాలతో అభిషేకాలు జరిపించి, పట్టువస్త్రాలు, పసుపు,కుంకుమలు, పండ్లు సమర్పించి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాతలు పుల్లఖండం రాజయ్య, రమేష్‌బాబు, రాంబాబు, శ్రీనివాస్,ల కుటుంబసభ్యులు ఆద్వర్యంలో వారి తల్లిదండ్రులు పుల్లఖండం సత్యనారాయణ వెంకటమ్మ దంపతుల జ్ఞాపకార్థం నూతనంగా నిర్మించిన ఆలయ ద్వారం ఆర్చిగోపురంను అర్చకుల వేదమంత్రోత్స రణాలు, సన్నాయి మేళతాళాల నడుమ భక్తుల సమక్షంలో దాతలు ప్రారంభించారు. అనంతరం శ్రీభూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను రథంపై అలంకరించి భక్తులు ఏడు కొండలవాడ వెంకటరమణ గోవిందా గోవిందా నామస్మరణాలతో ఆలయ ప్రాంగణంలో రథోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. దాతలు పుల్లఖండం రాజయ్య దంపతులు, రమేష్‌బాబు దంపతులు, రాంబాబు దంపతులు, శ్రీనివాస్ లక్ష్మి దంపతులు, పుల్లఖండం శ్రీనివాసగుప్తా, బోనగిరి సుదర్శన్‌రావు, పర్చూరి కుటుంబరావు కనకమ్మ, టిటిడి ఆలయ ప్రచార జిల్లాకమిటి సభ్యులు మాళోత్ రాములునాయక్ మాణిక్యమ్మ, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత, బేతి వెంకటేశ్వర్లు, పుల్లఖండం వేణుగోపాల్ కవిత, గంగావత్ లక్ష్మణ్‌నాయక్ భారతి, రావూక విమల్‌కుమార్ జైన్, జక్కుల పాండురంగారావు, జవ్వాజి నరసింహరావు సరోజిని, కందునూరి శ్రీనివాస్, పుల్లూరు వెంకటరెడ్డి, కందునూరి ఉపేందర్ అరుణ, గుగులోత్ శ్రీనివాస్, కణతం సత్యనారాయణరెడ్డి, జడశ్రీను, పవన్‌జైన్, రమా, బేతి సరోజిని, బేతి సత్యనారాయణ, లక్ష్మి, సుజాత, తదితరులున్నారు.

# మహబూబాబాద్ వార్త

## ఆటో ప్రమాధంలో మరణించిన బాలిక

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*



ఆటో, టాటాఎస్ వాహనాలు ఎదురెదురుగా ఢీకిన్న ఘటనలో బాలిక మృతిచెందిన విషాదకర సంఘటన శనివారం జిల్లాలోని కురవి మండలం లింగ్యతండా స్టేజి సమీపంలో చోటుచేసుకుంది. కురవి మండలకేంద్రానికి చెందిన తొడుసు వెంకన్న - సరితల కూతురు నేహశ్రీ(16) ఈ రోడ్డు ప్రమాదంలో మృతిచెందింది. ఇటీవల పదొవ తరగతి పరీక్షల ఫలితాలు విడుదల కాగా నేహశ్రీకు 560మార్కులు సాదించింది. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ముస్లింల త్యాగానికి ప్రతీక బక్రీద్

*మరిపెడ,జూన్7,ప్రభాతవార్త:*



త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను ముస్లిం సొదరులు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలను రంగురంగులతో రకరకాల విద్యుత్ దీపాలతో అలంకరించారు. మరిపెడ మున్సిపాలిటి కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లోని ముస్లింలు చిన్నా,పెద్ద తేడా లేకుండా ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి మసీదుకు వెళ్లి భక్తిశ్రద్ధలతో నమాజ్ చేశారు. ముస్లింలకు ప్రధానమైన పండుగల్లో రంజాన్ తర్వాత బక్రీద్ అన్నారు. ఈ పండుగను పురస్కరించుకొని గొర్రెపోతులను బలిచ్చి పేదలకు, బందువులకు చిన్నచిన్న ప్యాకేజిలు దానం చేశారు. అలా చేయడం వలన పాపాలు పోయి పుణ్యాలు కలుగుతాయని వారి ప్రగాఢ విశ్వాసం. ప్రతి ఒక్క ముస్లిం సొదరుడు తన ఉన్న దాంట్లో కొంత పేదలకు దానం చేయడమే వారి భక్తికి నిదర్శనం

## ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

**-సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి**

*గార్ల, జూన్7 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి అన్నారు. మండల పరిధి మద్దివంచ గ్రామంలో రాగం సత్యనారాయణ, గుగులోత్ భీమ్లా అద్యక్షతన అమరవీరుల స్మారకభవనంలో ఏర్పాటు చేసిన సిపిఐ గ్రామశాఖ మహసభలో ఆయన ముఖ్యఅతిధిగా పాలొగ్నిఇ మాట్లాడారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడులను వెంటనే రద్దుకు పూనుకోవాలని డిమాండ్ చేశారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపడితే ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వేలమంది నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ఉక్కుపరిశ్రమ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం పూనుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాంపురం గ్రామం సమీపంలో ప్రవహిస్తున్న పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని దశాబ్ధాల కాలం నుండి భారతకమ్యూనిస్టు పోరాటాలు చేస్తుందని, ప్రజల మద్యనే తిరుగుతూ సిపిఐ ప్రజాసమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేస్తుందన్నారు. మండలంలో ప్రజాసమస్యల పరిష్కారం, మండల అభివృద్ది కోసం మండల కమిటి ఆద్వర్యంలో ప్రజలకు అందుబాటులో ఉంటు పరిష్కారంలో అగ్రభాగాన నిలుస్తుందని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. అనంతరం సిపిఐ పార్టి గ్రామ కమిటిని ప్రకటించారు, కార్యదర్శిగా దూపాటి జనార్ధన్, సహాయ కార్యదర్శిగా రాగం సత్యనారాయణ, గుగులోత్ భీమ్లా,లను ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో రాగం రమేష్, కట్టెబోయిన భిక్షమయ్య, ఇరుగు వెంకటేష్, పొన్నం వెంకటేశ్వర్లు, మేకపోతుల వెంకన్న, ఇలుటూరి వెంకన్న, పిచ్చయ్య, చిటాకుల రాములు, రాగం పుల్లయ్య, చౌకాల భిక్షం, బాసిపంగు శ్రీనివాస్, దాదేమియా, తదితరులున్నారు.

# గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈత, ఫోటోలు, వీడియోలు తీయడం పై నిషేధం

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ టిఎస్ దివాకర

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈత కొట్టడం, ఫోటోలు, వీడియోలు తీయడంపై నిషేధం విధించినట్లు ఇంచార్జి జిల్లా కలెక్టర్ టి ఎస్ దివాకర తెలిపారు. శనివారం గోదావరి నదిలో ఈత కొట్టడానికి వెళ్లి ఆరుగురు విద్యార్థులు మరణించిన సంఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. గోదావరి నదిలో ఈత కొట్టడం, ఫోటోలు దిగడం, సోషల్ మీడియా కోసం వీడియోలు తీయడం, రీల్స్ రూపొందించడం వంటివి ప్రమాదకరమైన చర్యలుగా మారుతున్న నేపథ్యంలో, ప్రజల ప్రాణాలను రక్షి ంచే ఉద్దేశంతో ఈ కార్యకలాపాలపై నిషేధం విధించబడినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా యువత రీల్స్ కోసం తీయు వీడియోలు ప్రమాదకరంగా మారుతున్నాయని, అవి ప్రమాదాలకు దారి తీసి ప్రాణాలు కోల్పోతున్నట్లు తెలిపారు. నిషేధ సమాచారం ప్రజలకు తెలిసేలా విస్తృతంగా టామ్ టామ్ వేయించాలని, పటిష్ట గస్తీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఈత కొట్టడం, వీడియోలు తీయడం పూర్తిగా నిషేధించబడినదని ప్రజలు ఇట్టి విషయాన్ని గమనించి గోదావరి, చెరువులు, కాలువలు వంటి వాటిలో ఈతకు వెళ్లడం, ఫోటోలు దిగడం, వీడియోలు తీయడం వంటివి నిషేదమని ప్రజలు గమనించాలని ఆయన స్పష్టంచేశారు. నిబంధనలను ఉల్లంఘించిన ఉన్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రజలు ప్రాణాలు కాపాడుటలో యంత్రాంగం జాగ్రత్తగా ఉండాలని, భద్రతా నిబంధనలను పాటించాలని సూచించారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

మునుగోడు జూన్ 07 ప్రభాత వార్త

మండల పరిధిలోని చీకటిమామిడి గ్రామానికి చెందిన సత్తు రాములు ముదిరాజ్ (55) శుక్రవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ శనివారం మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి తన వంతుగా రూ.20,000/ ఆర్థిక సహాయం పంపించగాఇట్టి నగదును వారి కుటుంబ సభ్యులకు ముదిరాజ్ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు జెట్టి గణేష్ ముదిరాజ్, సంఘం మండల అధ్యక్షులు సుర శంకర్ ముదిరాజ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పండుగ అశోక్ ముదిరాజ్ , చీకటిమామిడి గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భయ్యా శంకర్ ముదిరాజ్,సుర ఆంజనేయులు ముదిరాజ్,సత్తు చంద్రయ్య ముదిరాజ్. సత్తు అంజయ్య ముదిరాజ్, వనం సత్తయ్య ముదిరాజ్ ,వనం వెంకన్న ముదిరాజ్, పులకరం ఆంజనేయులు ముదిరాజ్,పులకర నరసింహ ముదిరాజ్,సత్తు లింగస్వామి ముదిరాజ్. పులకర శ్రీరాములు ముదిరాజ్ మరియు గ్రామ ముదిరాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ ప్రార్ధనలు

మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త

స్థానిక మసీద్ ప్రాంగణంలో, ఈద్గా ప్రాంగణంలో, మండలంలోని అన్ని గ్రామాలలో గల మసీదులలో శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా భక్తి శ్రద్దలతో ప్రార్ధన కార్య క్రమాలను ఘనంగా నిర్వహించారు. అన్నదానములు, స్వీట్లు, పండ్లు, పాయసములు, పేద కుటుంబాలకు అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాలలో బ క్రీద్ పండుగను ఉత్సాహభరితంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఖాజా అజ్గర్ అలీ,మహ మ్మద్ అబ్దుల్ ఫరీద్,మహ్మద్ మోషన్‌బాబా,మహ్మద్ అబ్దుల్ సుభానీ, షేక్ అబ్దుల్ రహమాన్,రషీద్,మోసిన్,జాన్‌మియా,ఇమామ్,నాగుల్ మీరా,అబ్దుల్ కరీం,అజర్‌వల్లీ,దస్తగిరితోపాటు భారీసంఖ్యలో ముస్లిం కుటుంబాల సభ్యు లు పాల్గొన్నారు.

## రేవూరు, మేళ్లచెరువులలో బడిబాట

మేళ్లచెరువు జూన్ 7 ప్రభాతవార్త

మండలంలోని రేవూరు గ్రామంలో శనివారం రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారధ్యంలో బడిబాట కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో సౌకరా ్యలు, నాణ్యమైన విద్య, భోజన పథకములు, రాయితీలు వివరించి తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పి ంచమని ప్రతి ఇంటిలో కోరారు. ప్రధానోపాధ్యాయులు భూక్య రాములునాయక్, ఉపాధ్యాయులు గంధం రంగారావు,కొట్టె రవీంద్రరావు,పిన్ని మధు,బొ గ్గారపు మదన్‌మోహన్‌గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు మాత్రమే ఇవ్వాలి

చండూరు,7జూన్.ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అనర్హులను తొలగించి,అర్హులకు మాత్రమే ఇవ్వాలని భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్ డిమాండ్ చేశారు.చండూరు మున్సిపల్,మండలశాఖల ఆధ్వర్యంలో స్థానిక శీలాఅనసూయ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన చండూరు కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్‌గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన పేద ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులు వారి ఇష్టారీతిగా అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.లిస్టులను రీవెరిఫై చేసి పేదప్రజలకు న్యాయం చేయాలని,లేనిచో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాబోయే రోజుల్లో బిజెపి నాయకులు గత 11సంవత్సరాలుగా నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేసేవరకు వదిలేప్రసక్తి లేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ముదిగొండ ఆంజనేయులు,మున్సిపాలిటీ అధ్యక్షులు పందుల సత్యంగౌడ్,రాష్ట్ర ఓబిసిమోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం,సింగిల్‌విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు నకిరేకంటి లింగస్వామి,భూతరాజు శ్రీహరి,జిల్లా నాయకులు ఇరిగి ఆంజనేయులు,పార్టీ ప్రధాన కార్యదర్శులు



పడసనబోయిన శ్రీను, భూతరాజు స్వామి,సోమశంకర్,ఆవుల అశోక్ యాదవ్,పార్టీ ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, జెట్టి యాదయ్య,నలపరాజు యాదగిరి,చెనగాని శేఖర్,పల్లెగోని చంద్రమౌళి,పార్టీ కార్యదర్శి దాసరి శంకర్,ఇరిగి శివ,బూతరాజు వేణు,కోశాధికారి మంచుకొండ సాగర్,నల్ల శ్రీను, కార్యవర్గ సభ్యులు మర్ల రమేష్,గుండెల యాదగిరి,దాసరి సైదులు,రామరాజు,బూత్ అధ్యక్షులు చిట్టిపోలు వెంకటేశం,చెరుపల్లి కృష్ణ,గన్నవరం నాగరాజు,పున్నా అరుణోదయ, నలపరాజు సత్తయ్య,నిమ్మల వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

## నగేష్ ఆశయ సాధనకోసం కృషి చేయాలి

గట్టుప్పల్,7జూన్.ప్రభాతవార్త:

సిపిఎం పార్టీ కార్యకర్తలు నగేష్ ఆశయాల సాధనకోసం కృషి చేయాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు.శనివారం గట్టుప్పల్ మండల కేంద్రంలోని నగేష్ నివాసంలో నిర్వహించిన సంతాపసభలో ఆయన నగేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నగేష్ పార్టీకి చేసిన సేవలు మరువలేనివని,కార్మికుల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలు



ఆదర్శప్రాయమని అన్నారు.నగేష్ భవననిర్మాణ కార్మికులు,హమాలీలు,ట్రైఅండ్‌డై యూనియన్ కార్యకర్తల సమస్యలపై అండగా నిలిచారని, గ్రామపంచాయతీ వర్కర్ల సహా అనేక రంగాల్లోని కార్మికుల హక్కుల సాధనకోసం ఆయన పలు ఉద్యమాలు నిర్వహించారని అన్నారు.గత 15ఏళ్లుగా సిపిఎం సభ్యుడిగా సేవలందించిన నగేష్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలద్వారా ప్రశ్నించారని పేర్కొన్నారు.నగేష్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు,గట్టుప్పల్ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం,ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ,మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్,ఎండి రబ్బాని,అచ్చిన శ్రీనివాస్, పగిళ్ల శ్రీనివాస్,ఖమ్మం రాములు,హమాలీ సంఘం నాయకులు దుబ్బాక శంకర్,బొబ్బల చంద్రయ్య,నగేష్ కుటుంబ సభ్యులు పార్వతమ్మ, కకునూరు రాము,తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో బక్రీద్ వేడుకలు

కొండమల్లేపల్లి,7జూన్.ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవల్లి గ్రామంతోపాటు,కొండమల్లేపల్లి పట్టణంలోని ముస్లిం సోదరులు శనివారం భక్తి శ్రద్దలతో బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రవక్త ఇబ్రహీం,ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లిం సోదరులు పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు.అనంతరం ముస్లీం సోదరులు మజీద్ చేరుకుని అక్కడినుండి తక్బీర్ చేసుకుం టూ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర కళాశాలవద్ద ఉన్న ఈద్గాను చేరుకున్నారు.మౌలానా ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అనంతరం ఎండి నజీర్ మౌలానా ఖాస్మీ మాట్లాడుతూ ఇబ్రహీం ప్రవక్త స్ఫూర్తితో ముస్లీం సోదరులు దైవ మార్గంలో పయనిస్తూ,బక్రీద్‌రోజు నమాజ్ అనంతరం ఖుర్బానీ ఇస్తారని, ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది హజ్ యాత్రికులు బక్రీద్‌రోజు మక్కాను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేస్తారని అన్నారు.ఈ సంద ర్భంగా బక్రీద్ పండుగ విశిష్టతను తెలియజేశారు. అనంతరం ప్రత్యేక నమాజ్ నిర్వహించి పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఒకరినొకరు ఆలింగనం చేసుకుని



ఈద్ ముబారక్ చెప్పుకున్నారు.వందల సంఖ్యలో ముస్లీం సోదరులు ఈద్గాకు తరలివచ్చి ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ అజ్మీర రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశారు.బక్రీద్ పండుగ సందర్భంగా వివిద ముస్లీం మస్జీద్‌ల ఇమామ్‌లు,కమిటీ సభ్యులు,ఈద్గా కమిటీ సభ్యులు,పట్టణ ముస్లింలతోపాటు పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గా ప్రార్థనల్లో పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి

చింతపల్లి,7జూన్.ప్రభాతవార్త:

గ్రామాలలో భారతీయ జనతాపార్టీ కార్యకర్తలు స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ పిలుపునిచ్చారు.శనివారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో నిర్వహించిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలకు



కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. 11సంవత్సరాల కాలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై,అభివృద్ధిపై గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి బూత్‌లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు,నాయకులు శివర్ల రమేష్,కుకడపు రామకృష్ణ,ఎగిరిశెట్టి అనిత,వెన్నం శేఖర్,గొడుగు శ్రీనివాస్,బొడ్డు మహేష్,గజ్జె అభినవ్,మోర వెంకటరమణ,మల్లేష్,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

చింతపల్లి,7జూన్.ప్రభాతవార్త:



మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాలలో శనివారం బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని ఈద్గాతోపాటు మండల పరిధిలోని మాల్ వెంకటేశ్వరనగర్, వింజమూరు,కుర్మేడు,వెంకటంపేట గ్రామాలలోని ఈద్గాలవద్ద ముస్లింలు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ఈ సందర్భంగా వివిద పార్టీల నాయకులు,అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

చింతపల్లి,7జూన్.ప్రభాతవార్త:



మాల్ వెంకటేశ్వరనగర్ చెక్‌పోస్ట్ వద్ద శనివా రం తెల్లవారు జ ా వ ు న ్ మల్లేపల్లివైపునుండి హైద్రాబాద్‌వైపు వెళుతున్న వాహనాలను తనిఖీ చేయగా, డిసిఎం వాహనం లో అక్రమంగా 9ఆవులు, 9లేగదూడలను ఒకదాని ఒకటి వేసి హిసిస్తూ తరలిస్తుండగా, స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ముత్యాల రామూర్తి తెలిపారు.స్వాధీనం చేసుకున్న గోవులను శ్రీకృష్ణ గోకులం చింతపల్లి గోశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రెవెన్యూ సదస్సుపై ముందస్తు అవగాహన

### మట్టెవాడలో గ్రామపెద్దల ప్రయోగం

*గూడూరు, జూన్ 7, ప్రభాతవార్త*



భూభారతి చట్టం అమలు చేస్తున్న క్రమంలో రైతుల సమస్యల గురించి తెలుసుకునేందుకు ప్రభుత్వ పరంగా కొన్ని రోజులుగా గ్రామగ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం ఇప్పటికే గూడూరు మండలంలోని సుమారు పది గ్రామాల్లో సదస్సులు నిర్వహించిన రెవెన్యూ అధికారులు రైతుల నుండి ధరఖాస్తులు స్వీకరించారు. ఈ రెవెన్యూ సదస్సుల నేపథ్యంలో మండలంలోని మట్టెవాడ గిరిజన గ్రామంలో గ్రామస్తులు కొందరు ముందస్తు చర్యలకు ఉపక్రమించారు. భూభారతి ద్వారా తమ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులో ఏ విధంగా ధరఖాస్తులు చేసుకోవాలన్న దానికై ముందుగానే గ్రామ రైతులను సిద్ధం చేసేందుకు శనివారం ఆ గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల షెడ్యూలు ప్రకారం ఈనెల 11న మట్టెవాడ గ్రామంలో అధికారులు సదస్సు నిర్వహించనున్నారు. గ్రామంలో చాలా మంది రైతులు చాలా రకాలుగా గత కొంతకాలంగా భూ సమస్యలను ఎదుర్కొంటున్న క్రమంలో వాటిని అధిగమించేందుకు ఈ రెవెన్యూ సదస్సులను ఎలా ఉపయోగించుకోవాలన్న దానిపై శనివారం అక్కడి గ్రామపంచాయతి కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. ఇందులో ఆ గ్రామానికి చెందిన అడ్వకేట్ వాసం ఆనందకుమార్ పాల్గొని భూ సమస్యలపై భూభారతి చట్టం ద్వారా ఏవిధంగా పరిష్కారం పొందాలో, రెవెన్యూ సదస్సుల్లో ఏ విధంగా ధరఖాస్తులు చేసుకోవాలో రైతులకు వివరించారు. గ్రామ శివారులో భూములు సాగు చేసుకుంటున్న అనేక మంది రైతులు తమ భూముల వివరాలు రెవెన్యూ రికార్డులలో నమోదై లేని కారణంగా ప్రభుత్వ పరంగా అందే రైతు భరోసా, రైతు భీమా, కిసాన్‌యోజన వంటి స్కీమ్స్ ద్వారా లబ్ది పొందలేకపోతున్నారని, ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్న క్రమంలో భూ సమస్యల పరిష్కారం దిశగా అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలోనే రైతుల ద్వారా వాటిని తెలుసుకుంటున్నదని రైతులకు వివరించారు. హక్కు పత్రాలు కలిగి ఉన్న రైతుల భూమి వివరాలను కూడా రెవెన్యూ అధికారులు భూభారతి పోర్టల్‌లో నమోదు చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ వాసం సమ్మయ్య, ఈసం రమేష్, బిజ్జ పొట్టయ్య, అజ్మీర రమేష్, బిజ్జ నర్సయ్య పాల్గొన్నారు.




## అనాథాశ్రమంలో జన్మదిన వేడుక



*కేసముద్రం, జూన్ 7, ప్రభాతవార్త*

తమ కూతురు మోక్ష జన్మదిన వేడుకను అనాథాశ్రమంలో నిర్వహించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు మండలంలోని బడితండాకు చెందిన బానోతు వీరన్న, ప్రియాంక దంపతులు. ఈమేరకు మహబూబాబాద్‌లోని దైవకృప అనాథాశ్రమంలో అక్కడి పిల్లల మధ్య శనివారం మోక్ష జన్మదిన వేడుక నిర్వహించారు. మోక్ష తన కిడ్డిబ్యాంక్‌లో దాచుకున్న రూ. 3వేలు ఇందుకొరకు వెచ్చించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు పలక, పెన్సిళ్లు అందజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## కంఠమహేశ్వరస్వామికి బిఆర్ఎస్ నేతల ప్రత్యేక పూజలు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

*మర్రిగూడ,7జూన్.ప్రభాతవార్త:*



మర్రిగూడ మండలం యరగండ్లపల్లి మండలంలో గల శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయంలో శనివారం విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూల్లో పలువురు బిఆర్ఎస్ నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, భువనగిరి పార్లమెంట్ ఇన్చార్జ్ క్యామ మల్లేష్, మాజీ కల్లుగీత కార్పోరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్, బిసిసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిఖర కలశ ప్రతిష్టాపనలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశధారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ భగవంతుని ఆశిస్సులు ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. పండుగలు సంస్కృతి సాంప్రదాయాల మనుగడకు తోడ్పడతాయన్నారు. ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తన కలిగిఉండి భగవంతుని ఆశిస్సులు పొందాలని కోరారు. ఆలయ పున:నిర్మాణానికి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి 5లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు ఉత్సవకమిటీ సభ్యులు తెలిపారు. వారితోపాటు మాల్ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, మాజీ ఎంపిపి అనంత రాజుగౌడ్, మాజీ వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్, రైతుబంధుసమితి మండల మాజీ అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, సహకార సంఘం చైర్మన్‌లు పందుల యాదయ్యగౌడ్, బాలం నరసింహ, మాజీ ఎంపిటిసిలు ఊరిపక్క సరిత నగేష్, మారగోని రామన్న, మాజీ సర్పంచులు చెరకు లింగం గౌడ్, ఐలి లక్ష్మీనరసింహ, సీనియర్ నాయకుడు రామిడిఆ వెంకటరమ ణారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ముదం శ్రీనివాస్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమానికి హాజరైన నాయకులను గౌడసంఘం పెద్దలు శాలువాలతో సన్మానించారు. అనంతరం బిఆర్ఎస్ యువజన నాయకడు వల్లంల విమల సంతోష్‌యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో కంఠమహేశ్వరస్వామి ఉత్సవకమిటీ సభ్యులు, గౌడ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మును'గోడు'ను పట్టించుకోని అసమర్థ ఎమ్మెల్యే కోమటిరెడ్డి

-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్అర్



*మిర్యాలగూడ, మే 7 ప్రభాతవార్త*

పేదింటి అడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిర్యాలగూడ మండల, పట్టణానికి చెందిన 300మందిలబ్ధిదారులకుకళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డినాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల, రైతుల, రైతు కూలీల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. అందులో భాగంగానే ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. మిర్యాలగూడ నియోజకవర్గం అదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన తాగునీరు, సాగునీరు, రోడ్లుతదితర మౌళిలక వసతుల కల్పనకు ప్రణాళికబద్ధంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన పేదలందరికి ప్రభుత్వ సంక్షేమపథకాలు అందుతాయని, అందులో ఎలాంటి అపోహలకు అస్కారం లేదన్నారు. తాను ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాకునూరిబసవయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి అవుల రజితదేవేందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి ఎస్‌కె జిందా, నాయకులు సారెడ్డి శంకర్‌రెడ్డి, కట్టెబోయిన రామలింగయ్యయాదవ్, గుండు నరేందర్‌గౌడ్, జెట్టి లింగయ్యయాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లుదేశిడి శేఖర్‌రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, చిలుకూరి బాలు, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని 25వ వార్డుకు చెందిన బుసిరెడ్డి రమేష్‌రెడ్డి–సువర్ణ కుమార్తె సుష్మకు ఒక లక్షా 16వేల కళ్యాణ లక్ష్మి చెక్కును స్థానిక ఎమ్మెల్యే క్యాంపులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) చేతులమీదుగా 25వ వార్డు ఇంచార్జిగోదాల జానకీరామ్‌రెడ్డితో కలిసి అందజేశారు. వారి వెంట యూత్ కాంగ్రెస్ నాయకులు షేక్. అజారోద్దీన్, లక్ష్మణ్, శ్రీనివాస్‌రోథోడ్‌లున్నారు.

## తెలంగాణ సాధించిన కేసీఆర్ ను తిట్టడానికే సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు సభ - చిరుమర్తి లింగయ్య

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 7*

తెలంగాణ సాధించిన కేసీఆర్‌ని తిట్టడానికే సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు సభ పెట్టుకున్నారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు, శనివారం నాడు నార్కట్ పల్లి పట్టణ కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీగా బీఆర్ఎస్ స్వాగతం పలికింది తప్ప ఎక్కడ అడ్డుకోలేదని అన్నారు, రాష్ట్రంలో కాంగ్రెస్ ఒరగబెట్టింది ఏమి లేదు, చిల్లర మాటలు, తిట్ల దండాకలతోనే సమయం వెళ్లదీస్తుందని మండిపడ్డారు. ప్రాణాలను పణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ ను తిట్టడాన్ని ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు, ఇప్పుడు జిల్లాలో ఉన్న కాంగ్రెస్ హేమాహేమీలే అప్పుడు రైతులను రెచ్చగొట్టి ప్రాజెక్టుల నిర్మాణానికి అడ్డుపడ్డారు, బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన గంధమల్లకు మళ్లీ శంకుస్థాపన చేయడం సిగ్గుచేటనీ ఎద్దేవా చేశారు, నాడు కాంగ్రెస్ నాయకులు అడ్డం పడిన ప్రాజెక్టు ఇప్పుడు నిర్మిస్తారా? కాళేశ్వరం కూలిపోయింది అని అబద్దాలు చెప్పారు. రేవంత్ రెడ్డి అబద్దాలతో సభను సాగించారు, కాళేశ్వరం, మల్లన్న సాగర్ లేకుండా గంధమల్లకు నీళ్ళు రావు అనేది కాంగ్రెస్ నాయకులు గ్రహించాలి, యాదగిరి క్షేత్ర సన్నిధిలో మెడికల్ కళాశాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 182 కోట్లు మంజూరు చేసి, హరీష్ రావు శంకుస్థాపన చేశారు, చేసిన పనులకే శంకుస్థాపన చేయడం అనేది సిగ్గు చేటని విమర్శించారు, యాదాద్రిని యాదగిరిగుట్ట గా మార్చడాన్ని ఏవరు స్వాగతించలేదు, వందల సంవత్సరాలైనా కేసీఆర్ పేరు యాదగిరి క్షేత్రంపై సువర్ణక్షత్రాలతో చెక్కబడే ఉంటుందనీ, పదేండ్లు కేసీఆర్ సంపద సృష్టిస్తే కాంగ్రెస్ కొల్లగొడుతున్నారనీ విమర్శించారు, కేసీఆర్ ఆనవాళ్ళు లేకుండా చేయడం ఏవరి తరం కాదు, ప్రపంచ సుందరీమణులు వచ్చినప్పుడు చూపెట్టినవి కేసీఆర్ ఆనవాళ్ళు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన నిర్మాణాలు ప్రపంచ సుందరీమణులకు ఎందుకు చూపట్టలేదనీ ఆయన ప్రశ్నించారు, దాదాపు అన్ని నియోజకవర్గాల్లో పోలీసులు, అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారనీ, రేవంత్ రెడ్డి మాట్లాడుతుంటే, కేసీఆర్ ను తిడుతుంటే ప్రజలు బాధపడుతున్నారనీ తెలిపారు, రైతు రుణమాఫీ పూర్తిగా ఇవ్వకపోవడంతోనే రైతులు ఆలేరు సభకు రాలేదనీ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఏవరు సంతోషంగా లేరనీ ఆయన అన్నారు, మొత్తంగా కాంగ్రెస్ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దోసపాటి విష్ణుమూర్తి, బ్రాహ్మణవెల్లెంల మాజీ ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, షాపల్లి మాజీ సర్పంచ్ కర్నాటి ఉపేందర్, నాయకులు దుబ్బాక శ్రీధర్, పక్కీర్ సత్తిరెడ్డి, జినుకల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# 4కోట్ల 12లక్షలు నిధులు మంజూరు చేపించిన మంత్రి శ్రీధర్‌బాబు

**-కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**-16అంగన్వాడీ భవనాలు, 11జిపి భవనాలు మంజూరు**

*కాటారం, జూన్ 7, ప్రభాతవార్త*

మంథని నియోజకవర్గ పరిధిలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 5మండలాలైన కాటారం సబ్ డివిజన్ పరిధిలో 5మండలాలకు 16అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు అదేవిధంగా 11గ్రామ పంచాయతీ నూతన భవనాలకు 4కోట్ల 12లక్షలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మంజూరు చేపించినట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.

-కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20లక్షలు, ధర్మసాగర్ భవనానికి రూ. 20లక్షలు, అదేవిధంగా నూతన అంగన్వాడీ భవనాలైన రేగులగూడెం(బూడిదిపల్లి), ఒడిపిలవంచ, ఇబ్రహీంపల్లి, జాదరావుపేటలకు ఒక్కో భవనానికి రూ12లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు.

-మహాముత్తారం మండలంలోని నూతన గ్రామ పంచాయతీ భవనాలు బోర్లగూడెం, మాదారం, ములుగుపల్లి, నిమ్మగూడెంలకు ఒక్కొక్క భవనానికి రూ. 20లక్షల చొప్పున, అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల భవనాలు గండి కామారం- గొల్లపల్లి, వజినేపల్లి- హుజూర్‌నగర్, బోర్లగూడెం-3 కేంద్రాలకు ఒక్కో భవనానికి రూ. 12లక్షల చొప్పున మంజూరైనట్లు తెలిపారు.



-మహదేవపూర్ మండలంలోని నూతన గ్రామ పంచాయతీలైన రావల్లికోట, కుదురుపల్లిలకు ఒక్కో భవనానికి రూ. 20లక్షల చొప్పున అదేవిధంగా నూతన అంగన్వాడీ భవనాలైన వలుగుల-2, మద్దులపల్లి-1, అంబట్‌పల్లి-2, బెగులూరు-2 భవనాలకు ఒక్కొక్క దానికి రూ. 12లక్షల చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు.

-మలహర్ రావు మండలంలోని నూతన గ్రామ పంచాయతీ భవనాలైన కొయ్యూరు, మల్లంపల్లిలకు ఒక్కో భవనానికి రూ. 20లక్షల చొప్పున, అదేవిధంగా మలహర్‌రావు మండలంలోని నూతన అంగన్వాడీ భవనాలైన మల్లంపల్లి, పెద్దతూండ్ల-కిషన్‌రావుపల్లి, వల్లెంకుంట, పెద్దతూండ్ల-2, పెద్దతూండ్ల-గాదంపల్లిలకు ఒక్కో భవనానికి రూ. 12లక్షల చొప్పున మంజూరు చేసినట్లు తెలిపారు.

-పలిమెల మండలంలోని నూతన గ్రామ పంచాయతీ భవనం లెంకలగడ్డకు రూ. 20లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా మంజూరైన ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి 12లక్షల రూపా యలను ఎన్‌ఆర్‌ఈజీఎస్,/15ఫైనాన్స్/ డబ్ల్యుడిఅండ్‌సిడి నిధుల నుండి 5మండలాలకు గాను 16అంగన్‌వాడీ కేంద్రాలు మరియు 11గ్రామ పంచాయతీ నూతన భవనాలకు 4కోట్ల 12లక్షలను మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ మంజూరు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా కాటారం, మహాముత్తారం, మహదేవపూర్, మల్హర్‌రావు, పలిమెల మండలాల్లో మంజూరైన గ్రామాలు అంగన్వాడీ కేంద్రాల భవనాలకు, గ్రామ పంచాయతీ భవనాలకు సంబంధించిన గ్రామాలలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సరదా సాన్నం విషాధం నింపింది..!

**-మేడిగడ్డ బ్యారేజ్‌లో ఆరుగురు యువకుల గల్లంతు**

**-బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు**

**-అధికారులను ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**-తీవ్ర విషాధం నెలకొన్న యువకుల గ్రామాలు**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్‌లో శనివారం సరదాగా ఈత కోసం ఏడుగురు యువకులు దిగారు. ఈక్రమంలో ఈత చేస్తున్న క్రమంలో వరద ఉధృతికి ఆరుగురు యువకులు గల్లంతయ్యారు. ఏడుగురిలో ఒకరు సేఫ్ అయ్యారు. ఈసంఘటనతో అంబట్‌పల్లి గ్రామం విషాధంలో నెలకొంది. గల్లంతైన యువకులందరికీ దాదాపుగా 18సంవత్సరాలు ఉన్నట్లు సమాచారం. గల్లంతైన వారిలో నలుగురు యువకులు మహదేవపూర్ మండలం అంబట్‌పల్లి గ్రామానికి చెందిన వారు కాగా మరో ఇద్దరు యువకులు మహాముత్తారం మండలం కోర్లకుంట, స్థంభంపల్లి(పిపి) గ్రామాలకు చెందిన వారుగా గుర్తించారు. గల్లంతైన వారిలో అంబట్‌పల్లి గ్రామానికి చెందిన మధుసూదన్, శివ మణి(నాని), రక్షిత్, సాగర్, మహాముత్తారం మండలం స్థంభంపల్లి(పిపి) గ్రామానికి చెందిన పసుల రాహుల్, కోర్లకుంట గ్రామానికి చెందిన బొల్లెడ్ల వందుగా గుర్తించారు. గల్లంతైన యువకులంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన కుటుంబ సభ్యులు, బంధు వులుగా గుర్తించారు. కాగా వీరంతా గ్రామంలోని బంధువుల వివాహానికి హాజరైనట్లుగా తెలుస్తోంది. వివాహం, విందు జరిగిన మరుసటి రోజు కార్యక్రమానికి హాజరైన యువకులంతా ఓ ఆటోలో మేడిగడ్డ బ్యారేజ్ వద్ద ఈతకోసం సరదాకు వచ్చి ఈత చేస్తున్న క్రమంలో వరద ప్రవాహానికి ఒక్కొక్కరుగా గల్లంతైనట్లుగా తెలిపారు. ఇద్దరు యువకులు సహాయం చేస్తున్న క్రమంలో వారు కూడా వరద ఉధృతికి గల్లంతైనట్లుగా తెలుస్తోంది. కాగా విషయం తెలుసుకున్న యువకుల కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని రోదిస్తున్న తీరు వలువురిని కంటతడి





పెట్టించింది. సమాచారం అందుకున్న వెంటనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహదేవపూర్ సిఐ రాంచందర్ రావు, మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్ చేరుకొని సహాయక చర్యలు చేపడుతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



జనగామ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాల్లో బక్రీద్ ఈద్ అల్ అదా వేడుకలను ముస్లిం సోదరులు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా మజీద్‌లు, ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రమంలోనే ముస్లిం సోదరులు బక్రీద్‌పండుగను భక్తిశ్రద్ధలతో ఈద్గాలవద్దకు వెళ్లి ప్రార్థన నిర్వహించి మత పెద్దలు బోధించే బోధనలను విని తమ పూర్వీకుల సమాధుల వద్ద ప్రార్థనలు గావించి జంతువులను కుర్బానీ చేసి అత్యంత వైభవంగా బక్రీద్ పండుగ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలను పలు పార్టీల నాయకులు తెలిపారు. బక్రీద్ వేడుకల సందర్భంగా సీఐ పి.దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదేవిధంగా బచ్చన్నపేట, నర్మెట, రఘునాథపల్లి, తరిగొప్పుల తదితర మండలాలవ్యాప్తంగా ముస్లిం సోదరులు బక్రీద్ ఈద్ అల్ అదా వేడుకలను ఘనంగా నిర్వహించారు. బక్రీద్ పండుగను మండలంలోని గ్రామాలలో ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో, త్యాగానికి మారుపేరుగా నిర్వహించుకుంటారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ఆర్థికసాయం రెట్టింపుచేయాలి

**-ఏఐటీయుసీ జిల్లాప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్**

*జనగామ టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :*




భవననిర్మాణ కార్మికులకు ఇస్తున్న సంక్షేమ పథకాల ఆర్థికసాయం రెట్టింపుచేయాలని ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం రోజున గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో జనగామ జిల్లా భవనిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఏర్పాటు చేయునైనది. ఈ సమావేశానికి సుద్దాల యాదగిరి అధ్యక్షతన ముఖ్యఅతిథిగా ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు లేనందున కార్మికులు తీవ్రనష్టం ఏర్పడుతుందని, భవననిర్మాణ కార్మికులు ప్రమాద మరణంవల్ల చనిపోతే 6లక్షలు ఇస్తున్నారని, 10లక్షలు ఇవ్వాలని, సహజ మరణముకు 5లక్షలు ఇవ్వాలని, పూర్తి అంగవైకల్యం పొందితే 10లక్షలు ఇవ్వాలని, పెండ్లి, ప్రసూతి ఆర్థిక సహాయం 30వేల నుంచి 1లక్ష వరకు పెంచాలన్నారు. 60సంవత్సరాలు నిండిన కార్మికులకు నష్టపరిహారం చెల్లించాలి అదేవిధంగా 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు 5వేల రూపాయలుపెన్షన్ ఇవ్వాలని, రాష్ట్ర జిల్లా కార్యాలయంలో మెమోరాండం ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఏఐటీయుసీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు. కావున తక్షణమే కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని, బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆకుల అచ్యుత్, చెల్లోజు మల్లేశం, లింగాల రాములు, గోల్కొండ నాగరాజు, చామకూర యాకూబ్, దయ నాగేష్, సిద్ధులు, రాములు, ప్రభాకర్, భుక్య సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం

*బచ్చన్నపేట, జూన్ 7 ప్రభాతవార్త:*

బచ్చన్నపేట మండలంలోని సాల్వపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముదిరాజుల కులదైవం అయిన పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం ఘనంగా ప్రారంభించారు. శనివారం పెద్దమ్మ పెద్దిరాజుల సమక్షంలో శనివారం సాల్వపూర్ ముదిరాజ్ సభ్యులు అందరూ అఖండ దీపారాధన, గంగ పూజ, గణపతి పూజ, హోమంలో పాల్గొనడం జరిగింది సిద్దిమతం ఉమాపతి సమక్షంలో ఈ పూజ కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు కులస్తులు పాల్గొన్నారు.